


RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:36 MONDAY,JUly 4,2026 PAGES:12 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :36 శనివారం, జూలై 4, 2026, పేజీలు -12 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI




# భారతదేశానికే ఆదర్శంగా నా తెలంగాణ రైతులు

- అత్యంత సంపన్నులుగా జీవించాలి.
- పచ్చ ని పంటలతో తెలంగాణ ప్రగతి పథంలో పరుగులు పెట్టాలి.

తెలంగాణ పత్రిక ప్రతినిధి: రైతే దేశానికి వెన్నుముక అలాంటి రైతుకు అండగా ఉండి చేయుట అందిస్తోంది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం.తెలంగాణ వ్యవసాయ రంగంలో కొత్త దిశగా అడుగులు పడుతున్నాయి. నీటి లభ్యత, మార్కెట్ అవసరాలు, మిగతా12లో

# ప్రక్షాళన దిశగా బీజేపీ జాతీయ కార్యవర్గం..



అమిత్ షాతో అధ్యక్షుడు నితిన్ నబిన్ కీలక భేటీ..

తెలంగాణ పత్రిక ప్రతినిధి: భారతీయ జనతా పార్టీ కేంద్ర సంస్థాగత వ్యవస్థలో కీలక మార్పులు చోటుచేసుకునే సూచనలు కనిపిస్తున్నాయి. పార్టీ కొత్త కేంద్ర బృందం ఏర్పాటు, జాతీయ కార్యవర్గ పునర్వ్యవస్థీకరణ, సంస్థాగత బాధ్యతల కేటాయింపు వంటి అంశాలపై చర్చించేందుకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ గురువారం (జూన్ 02) కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ భేటీ రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యత మిగతా2లో



# రైతు భరోసా నిధుల విడుదలలో రేవంత్ సర్కార్ రికార్డు

రైతు భరోసా పథకం అమలులో తెలంగాణ ప్రభుత్వం వేగం పెంచింది. కేవలం నాలుగు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో రూ. 6,590.37 కోట్ల రైతు భరోసా నిధులను జమ చేసి రికార్డు సృష్టించినట్లు ప్రభుత్వం వెల్లడించింది. 2

# అప్పులతో తెలంగాణను సర్వనాశనం చేశారు

## బీఆర్ఎస్ అప్పులు రూ.8.21 లక్షల కోట్లు కాదా?.. కేసీఆర్‌కు భట్టి సవాల్!

- అప్పులపై కేసీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్
- కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీ భారం తగ్గించిందన్న డిప్యూటీ సీఎం
- సింగరేణిని బీఆర్ఎస్ సంక్షోభంలోకి నెట్టిందని విమర్శ




తెలంగాణ పత్రిక ప్రతినిధి: తెలంగాణ అప్పులపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ఈసారి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఘాటు ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ హయాంలో భారీ అప్పులు చేశారని అన్నారు. అప్పులపై కేసీఆర్, హరీశ్ రావు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి హరీశ్ రావు తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని భట్టి మండిపడ్డారు. 2లో



- రాష్ట్ర అప్పుల విషయంలో కాంగ్రెస్ అబద్ధాలు చెబుతోందన్న హరీశ్ రావు
- సంగారెడ్డిలో జరిగిన అవగాహన సదస్సులో ప్రభుత్వ తీరుపై విమర్శలు
- మంత్రి జూపల్లి లేఖ ప్రకారం అప్పు రూ.1.77 లక్షల కోట్లు అని వెల్లడి
- అసెంబ్లీలో సీఎం చెప్పిన అప్పు రూ.3.45 లక్షల కోట్లు అని గుర్తు చేసిన మాజీ మంత్రి

తెలంగాణ పత్రిక ప్రతినిధి: రాష్ట్ర అప్పుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అబదాలు చెబుతోందని, ప్రభుత్వ పెద్దల మధ్యే లెక్కల్లో పొంతన లేదని మాజీ మంత్రి, బీఆర్ ఎస్ నేత హరీశ్ రావు తీవ్రంగా విమర్శించారు. సంగారెడ్డిలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అధ్యక్షతన 2లో

# లెక్కలు తప్పితే రాజీనామా చేస్తా..




## మీరు బీఆర్ఎస్ పార్టీని రద్దు చేస్తారా?: జూపల్లి

తెలంగాణ అప్పులపై చర్చకు తాను సిద్ధమన్న జూపల్లి

పాలమూరు పౌరుషమా, కల్వకుంట్ల పౌరుషమా తేల్చుకుందామని సవాల్

తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అప్పులపై అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి.

# వైద్య రంగంలో ఉస్మానియా అరుదైన ఘనత




హైదరాబాద్, జులై 3: నగరంలోని ఉస్మానియా ఆస్పత్రిలో 5 అవయవాల మార్పిడి శస్త్రచికిత్సను వైద్యులు విజయవంతంగా పూర్తి చేశారు. దీంతో వైద్యులను వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర నరసింహ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'తెలంగాణ రాష్ట్ర వైద్య రంగంలో సరికొత్త మిగతా2లో

## క్రిస్టియన్ మైనారిటీలకు శుభవార్త..

-సంక్షేమ పథకాల కోసం ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం 2

## ఇన్నాళ్లూ ఖమేనీ భౌతిక కాయాన్ని ఎలా భద్రపరిచారో తెలుసా?

2

- అమెరికా-ఇజ్రాయెల్ దాడుల్లో మరణించిన ఖమేనీ
- నాలుగు నెలల తర్వాత ప్రారంభమైన అంత్యక్రియలు
- ఇంతకాలం కోల్డ్ స్టోరేజ్‌లో భద్రపరిచిన భౌతికకాయం
- వివిధ నగరాల్లో భారీ స్థాయిలో తుది వీడ్కోలు ఏర్పాట్లు

# ఎస్ఐఆర్ నిలిపేయండి




- సుప్రీంకోర్టుకు విపక్షాల వినతి
- సుప్రీంకోర్టుకు 23 మంది విపక్ష నేతల లేఖ
- ఓటర్ల తొలగింపుపై తీవ్ర అభ్యంతరం
- కేంద్ర సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపణ
- ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని వ్యాఖ్య

తెలంగాణ పత్రిక: దేశ ఎన్నికల ప్రక్రియపై తీవ్ర ఆందోళనలు వ్యక్తం చేస్తూ విపక్షాలు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాశాయి. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని కోరాయి. ప్రజాస్వామ్య వ్యవస్థకు ముప్పు ఏర్పడిందని ఆరోపించాయి. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో పాటు 23 మంది విపక్ష నేతలు మిగతా2లో




# దేశంలోనే తొలిసారి.. ఈ-వేలంలో విమానాన్ని విక్రయించిన ఈడీ

తెలంగాణ పత్రిక : దేశంలోనే తొలిసారిగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ స్వాధీనం చేసుకున్న ఓ విమానాన్ని ఈ-వేలం ద్వారా విక్రయించింది. హైదరాబాద్ జోనల్ ఈడీ స్వాధీనం చేసుకున్న హాకర్ 800A విమానాన్ని విక్ర యించేందుకు ఈ నెల 1న ఎంఎస్‌టీసీ ద్వారా ఆక్షన్ నిర్వహించగా.. రూ. 3 కోట్లకు అమ్ముడు పోవడం విశేషం.హాకర్ 800A విమానం అనేది అంతకుముందు ఫాల్కన్ పోంజీ కేసు ప్రధాన నిందితుడు అమర్‌దీప్ కుమార్‌కు చెందినది. అయితే అమర్‌దీప్ నకిలీ మిగతా2లో




# ప్రధాని మోదీకి 'చిన్న చెల్లెలు' వచ్చింది!

- జపాన్ ప్రధానిని చెల్లెలుగా సంబోధించిన ప్రధాని మోదీ
- షింజో అబేను అన్నయ్యగా భావించేదాన్నని వెల్లడించిన తకాయిచి
- తొలి భారత పర్యటనకు వచ్చిన జపాన్ తొలి మహిళా ప్రధాని తకాయిచి

తెలంగాణ పత్రిక: భారత్, జపాన్ దేశాల మధ్య వ్యూహాత్మక సంబం ధాలు నూతన శిఖరాలకు చేరుతున్నాయి. కేవలం అధికారిక చర్చలకే పరిమితం కాకుండా, ఇరు దేశాల అధినేతల మధ్య నెలకొన్న బలమైన వ్యక్తిగత అనుబంధానికి నిదర్శన ంగా నిలిచి ఒక అరుదైన సన్నివేశం న్యూఢిల్లీలో ఆవిష్కృతమైంది. జపాన్ ప్రధానమంత్రి సనాయ్ తకాయిచిని భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎంతో ఆత్మీయంగా తన 'చెల్లెలు' మిగతా2లో

# వైద్య రంగంలో ఉస్మానియా అరుదైన ఘనత

నగరంలోని ఉస్మానియా ఆస్పత్రిలో 5 అవయవాల మార్పిడి శస్త్రచికిత్సను వైద్యులు విజయవంతంగా పూర్తి చేశారు. దీంతో వైద్యులను వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర నరసింహ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'తెలంగాణ రాష్ట్ర వైద్య రంగంలో సరికొత్త అధ్యాయం లిఖించబడింది. దేశ వైద్య చరిత్రలోనే అత్యంత అరుదైన ఘనతను ఉస్మానియా ప్రభుత్వ ఆస్పత్రి సొంతం చేసుకుంది. అవయవ దానం అనేది మహాదానం, ఈ సందేశాన్ని సమాజంలోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది.' అని అన్నారు. ఉస్మానియా ప్రభుత్వ ఆస్పత్రిలో తొలిసారిగా 5 అవయవాల మార్పిడి శస్త్రచికిత్సను వైద్యులు అత్యంత విజయవంతంగా పూర్తి చేశారు. సుమారు 36 గంటల పాటు ఎంతో క్లిష్టంగా సాగిన ఈ శస్త్రచికిత్సను విజయవంతం చేసిన డాక్టర్ మధుసూదన్ నేతృత్వంలోని వైద్య బృందాన్ని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సచివాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైద్యుల ప్రతిభను, వారి అంకితభావాన్ని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. అవయవదానం అనేది మహాదానమని, ఈ సందేశాన్ని సమాజంలోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఆస్పత్రులను కార్పొరేట్ స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం గట్టి సంకల్పంతో పనిచేస్తోందని మంత్రి దామోదర స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే వైద్య రంగ బలోపేతానికి పెద్దపీట వేస్తూ గత రెండున్నరేళ్ల కాలంలోనే 15 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని వెల్లడించారు. అంతేకాకుండా, తాజాగా మరో 6,238 పోస్టుల భర్తీకి ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అత్యాధునిక వైద్య సదుపాయాలను నిరంతరం విస్తరిస్తున్నామని, ఉస్మానియా వైద్యుల ఘనతతో తెలంగాణ వైద్య రంగానికి జాతీయ స్థాయిలో గొప్ప గుర్తింపు లభించిందని మంత్రి దామోదర్ రాజనర్సింహ హర్షం వ్యక్తం చేశారు.

# ఎస్ఐఆర్ నిలిపేయండి.. సుప్రీంకోర్టుకు విపక్షాల వినతి

దేశ ఎన్నికల ప్రక్రియపై తీవ్ర ఆందోళనలు వ్యక్తం చేస్తూ విపక్షాలు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాశాయి. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని కోరాయి. ప్రజాస్వామ్య వ్యవస్థకు ముప్పు ఏర్పడిందని ఆరోపించాయి. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో పాటు 23 మంది విపక్ష నేతలు ఈ లేఖపై సంతకం చేశారు. ఎన్నికల ప్రక్రియలో ప్రజల అసలు తీర్పు ప్రతిబింబించడం లేదని ఆరోపించారు. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల సూత్రాలు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ రాజకీయ ఉద్దేశాలతో జరుగుతోందని విపక్షాలు ఆరోపించాయి. సరైన పత్రాలు లేని పేదలు, దళితులు, ఆదివాసీలు, మైనారిటీల ఓటు హక్కు ప్రమాదంలో పడుతోందని పేర్కొన్నాయి. లక్షలాది మంది నిజమైన ఓటర్లు జాబితాల నుంచి తొలగింపునకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశాయి. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో 27 లక్షల మంది ఓటర్ల పేర్లు తొలగించారని లేఖలో పేర్కొన్నారు. 'లాజికల్ డిస్‌క్రిపెన్సీస్' పేరుతో ఈ తొలగింపులు జరిగాయని తెలిపారు. ఒక న్యాయ ట్రిబ్యునల్ పరిశీలించిన 1,777 కేసుల్లో 1,717 తొలగింపులు తప్పుగా జరిగాయని గుర్తించినట్లు వెల్లడించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై కూడా ప్రజల్లో అనుమానాలు పెరుగుతున్నాయని విపక్షాలు తెలిపాయి. అవసరమైతే బ్యాలెట్ పేపర్ విధానాన్ని తిరిగి పరిశీలించాలని సూచించాయి. దీనిపై విస్తృత ప్రజా చర్చ జరగాలని కోరాయి. సీబీఐ, ఈడీ, ఎన్ఐఏ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలను విపక్షాలపై రాజకీయ అస్త్రాలుగా ఉపయోగిస్తున్నారని ఆరోపించాయి. ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసేలా వ్యవస్థలను వినియోగిస్తున్నారని పేర్కొన్నాయి. రాజ్యాంగ పరిరక్షణ బాధ్యత సుప్రీంకోర్టుదేనని లేఖలో పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు తక్షణ జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని సుప్రీంకోర్టును కోరారు.

# రైతు భరోసా నిధుల విడుదలలో రేవంత్ సర్కార్ రికార్డు

రైతు భరోసా పథకం అమలులో తెలంగాణ ప్రభుత్వం వేగం పెంచింది. కేవలం నాలుగు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో రూ.6,590.37 కోట్ల రైతు భరోసా నిధులను జమ చేసి రికార్డు సృష్టించినట్లు ప్రభుత్వం వెల్లడించింది. నేడు నాలుగో విడతలో 4 నుంచి 5 ఎకరాల భూమి ఉన్న రైతులకు రూ.1,188 కోట్ల రైతు భరోసా నిధులను విడుదల చేసింది. ఈ విడతలో 4.41 లక్షల మంది రైతులు లబ్ధి పొందినట్లు ప్రభుత్వం పేర్కొంది. ఇప్పటివరకు మొత్తం 65.76 లక్షల మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా సాయం జమ చేసినట్లు అధికారులు వెల్లడించారు. మిగిలిన అర్హులైన రైతులకు కూడా దశలవారీగా నిధులు విడుదల చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రైతులకు ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకుందని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతు భరోసా నిధులు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నామని మంత్రి తెలిపారు.

# ప్రధాని మోదీకి 'చిన్న చెల్లెలు' వచ్చింది

భారత్, జపాన్ దేశాల మధ్య వ్యూహాత్మక సంబంధాలు నూతన శిఖరాలకు చేరుతున్నాయి. కేవలం అధికారిక చర్చలకే పరిమితం కాకుండా, ఇరు దేశాల అధినేతల మధ్య నెలకొన్న బలమైన వ్యక్తిగత అనుబంధానికి నిదర్శనంగా నిలిచి ఒక అరుదైన సన్నివేశం న్యూఢిల్లీలో ఆవిష్కృతమైంది. జపాన్ ప్రధానమంత్రి సనాయ్ తకాయిచిని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎంతో ఆత్మీయంగా తన 'చెల్లెలు' అని సంబోధించారు. న్యూఢిల్లీ వేదికగా జరిగిన 16వ భారత్-జపాన్ వార్షిక శిఖరాగ్ర సదస్సు సందర్భంగా ఈ ఆసక్తికర సంభాషణ చోటుచేసుకుంది. హైదరాబాద్ హౌస్‌లో నిర్వహించిన సమావేశంలో, దివంగత మాజీ ప్రధాని షింజో అబేను తాను సొంత అన్నయ్యలా భావించేదాన్నని తకాయిచి గుర్తుచేసుకున్నారు. అబేకు ప్రధాని మోదీ అత్యంత సన్నిహితులు కావడంతో, తనూ ఆయనను అదే దృష్టితో చూస్తున్నానని ఆమె పేర్కొన్నారు. దీనికి స్పందించిన మోదీ, ఆమెను 'చిన్న చెల్లెలు' అని సంబోధించారు. ఈ అనుబంధంతోనే ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళతామని ఇరు నేతలు ఆకాంక్షించారు. జపాన్ తొలి మహిళా ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తకాయిచి భారత్‌లో జరిపిన తొలి అధికారిక పర్యటన ఇది. ఈ పర్యటనలో భాగంగా ఇరు దేశాల మధ్య చరిత్రాత్మక ఒప్పందాలు కుదిరాయి. ముఖ్యంగా రక్షణ రంగంలో సంయుక్త అభివృద్ధి కోసం తొలిసారిగా ఒప్పందం కుదుర్చుకున్నారు. ఆర్థిక, ఇంధన భద్రతపై ఒక స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను ఆవిష్కరించడంతో పాటు, రానున్న పదేళ్లలో జపాన్ నుంచి 10 ట్రిలియన్ యెన్ల పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. ఈ సదస్సు ఇరు దేశాల మధ్య నెలకొన్న ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యంలో ఒక నూతన అధ్యాయానికి నాంది అని ప్రధాని మోదీ అభివర్ణించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సెమీకండక్టర్లు, ఇంధన రంగాల్లో పరస్పర సహకారంపై ఇరువురు నేతలు సుదీర్ఘంగా చర్చించారు. స్వేచ్ఛాయుతమైన, నియమ నిబంధనలతో కూడిన ఇండో-పసిఫిక్ ప్రాంతం కోసం కలిసి పనిచేయాలని ఇరు దేశాల అధినేతలు నిర్ణయించారు.

# లెక్కలు తప్పైతే రాజీనామా చేస్తా..

తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అప్పులపై అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. "తెలంగాణ అప్పులపై చర్చకు నేను సిద్ధం. సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌కు సాయంత్రం 5 గంటలకు వస్తా. మరి బీఆర్ఎస్ నేతలు సిద్ధమేనా?" అంటూ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సవాల్ విసిరారు. "ఖబడ్దార్ కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు. పాలమూరు పౌరుషమా, కల్వకుంట్ల పౌరుషమా తేల్చుకుందాం రండి" అని ధ్వజమెత్తారు. తన లెక్కలు తప్పు అయితే మంత్రి, ఎమ్మెల్యే పదవులకు తక్షణమే రాజీనామా చేస్తానని, మరి వారి లెక్కలు తప్పైతే రాజీనామా చేస్తారా? బీఆర్ఎస్ పార్టీని రద్దు చేస్తారా? అని ఛాలెంజ్ చేశారు. కేసీఆర్ రాకపోతే జూపల్లి చెప్పే లెక్కలు నిజమేనని మీడియా ముందు ఒప్పుకోవాలని అన్నారు. అసెంబ్లీలో రాష్ట్ర అప్పులపై కేటీఆర్, హరీశ్‌రావు ఒక్కొక్కరు ఒక్కో రకమైన అబద్ధపు లెక్కలు చెప్పారని జూపల్లి విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం దిగిపోయే నాటికి రాష్ట్రంపై ఏకంగా రూ.8,21,651 కోట్ల అప్పుల భారం మోపారని ఆయన మండిపడ్డారు. కార్పొరేషన్ల ద్వారా దొంగచాటుగా తెచ్చిన అప్పులను వీరు ఎందుకు దాస్తున్నారని ప్రశ్నించారు. తాను ఆత్మగౌరవం కోసం ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి, వ్యాపారాలు చేసుకుని రాజకీయాల్లోకి వచ్చానని.. పారిపోయే లక్షణం తనకు లేదని, అబద్ధాలు చెప్పే అలవాటు అంతకన్నా లేదని స్పష్టం చేశారు.

# దేశంలోనే తొలిసారి.. ఈ-వేలంలో విమానాన్ని విక్రయించిన ఈడీ

దేశంలోనే తొలిసారిగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ స్వాధీనం చేసుకున్న ఓ విమానాన్ని ఈ-వేలం ద్వారా విక్రయించింది. హైదరాబాద్ జోనల్ ఈడీ స్వాధీనం చేసుకున్న హాకర్(ఝుఎవతీ) 800ఙూ విమానాన్ని విక్రయించేందుకు ఈ నెల 1న ఎంఎస్‌టీసీ ద్వారా ఆక్షన్ నిర్వహించగా.. రూ.3 కోట్లకు అమ్ముడుపోవడం విశేషం. హాకర్ 800ఙూ విమానం అనేది అంతకుముందు ఫాల్కన్ పోంజీ కేసు ప్రధాన నిందితుడు అమర్‌దీప్ కుమార్‌కు చెందినది. అయితే అమర్‌దీప్ నకిలీ ఇన్వాయిస్ డిస్కౌంటింగ్ పేరుతో రూ.792 కోట్ల మోసానికి పాల్పడినట్టు ఈడీ తేల్చింది. దర్యాప్తులో భాగంగా ఈ విమానాన్ని గత మార్చి 7న ఈడీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత.. చట్టపరమైన ప్రక్రియ ద్వారా, పీఎంఎల్ఏ అడ్జుడికేటింగ్ అథారిటీ అనుమతితో దీనిని ఈ-వేలంలో రూ.3 కోట్లకు విక్రయించారు. ఈ సొమ్మును బాధిత పెట్టుబడిదారులకు తిరిగి చెల్లించనున్నారు. కాగా.. ఈ కేసులో ఇప్పటికే ముగ్గురు నిందితులు అరెస్ట్ అవ్వగా, దర్యాప్తు కొనసాగిస్తున్నట్టు ఈడీ తెలిపింది. అయితే.. ఈడీ స్వాధీనం చేసుకున్న విమానాన్ని పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో విక్రయించడం దేశంలో ఇదే తొలిసారి కావడం విశేషం. ఆస్తుల విక్రయ ప్రక్రియలో పారదర్శకత, పోటీ వాతావరణం కల్పించడం సహా ప్రభుత్వ ఆదాయాన్ని మరింత పెంచే దిశగా ఈ విధానం ఉపయుక్తమవుతుందని అధికారులు భావిస్తున్నారు.

## అప్పులతో తెలంగాణను సర్వనాశనం చేశారు..

సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న అప్పులు, ఆర్థిక వ్యవహారాలపై వివరాలు వెల్లడించారు. తమ తప్పులను కప్పిపుచ్చుకునేందుకే కేటీఆర్, హరీశ్ రావు ఎదురుదాడి చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో మొత్తం రూ.8.21 లక్షల కోట్ల అప్పులు చేసినట్లు భట్టి తెలిపారు. ఇందులో చెల్లించకుండా వదిలేసిన బకాయిలు కూడా ఉన్నాయని చెప్పారు. పదేళ్ల పాలన అబద్ధాల పునాదులపై సాగిందని విమర్శించారు. ఈ భారీ అప్పులపై మాజీ సీఎం కేసీఆర్ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ అప్పుల కారణంగా రెండున్నరేళ్లలో అసలు, వడ్డీలు కలిపి రూ.2,08,061 కోట్లు చెల్లించాల్సి వచ్చిందని భట్టి చెప్పారు. అయినప్పటికీ సంక్షేమ పథకాలను ఆపలేదన్నారు. అధిక వడ్డీ అప్పులను రీస్ట్రక్చరింగ్ చేయడం వల్ల వార్షిక వడ్డీ భారం రూ.34 వేల కోట్ల నుంచి రూ.11 వేల కోట్లకు తగ్గిందని వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో సింగరేణిని సంక్షోభంలోకి నెట్టిందని భట్టి ఆరోపించారు. కొత్త కోల్ బ్లాకులు తీసుకురాలేదని విమర్శించారు. బొగ్గు మాయం ఆరోపణలపై ఇప్పటికే సింగరేణి విజిలెన్స్ విచారణకు ఆదేశాలు ఇచ్చామని చెప్పారు. కొత్త కోల్ బ్లాకుల కోసం కేంద్రంతో చర్చలు కొనసాగుతున్నాయని తెలిపారు.

## అప్పుల లెక్కల్లో పొంతన లేదు..

ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్రం చేసిన అప్పు రూ. 1,77,058 కోట్లు అని మంత్రి జూపల్లి కృష్ణారావు స్వయంగా తనకు లేఖ రాశారని తెలిపారు. అయితే, ఇదే అంశంపై నాలుగు నెలల క్రితం అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం చేసిన అప్పు రూ. 3,45,294 కోట్లు అని చెప్పారని ఆయన గుర్తుచేశారు. ఒకే ప్రభుత్వంలోని మంత్రి ఒక లెక్క, ముఖ్యమంత్రి మరో లెక్క చెప్పడం గందరగోళానికి దారితీస్తోందని హరీశ్ రావు అన్నారు. అప్పుల విషయంలో ప్రభుత్వ పెద్దలు పరస్పర విరుద్ధ ప్రకటనలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఈ లెక్కల్లో ఏది నిజమో ప్రభుత్వం స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## క్రిస్టియన్ మైనారిటీలకు శుభవార్త..

రాష్ట్రంలోని క్రిస్టియన్ మైనారిటీల సంక్షేమ పథకాల కోసం ప్రభుత్వం ఆన్‌లైన్ దరఖాస్తులను ప్రారంభించింది. ఈ మేరకు మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ ఓబీఎంఎంఎస్ (ాదీవీమీ) పోర్టల్‌ను ప్రారంభించారు. అర్హులైన క్రిస్టియన్ మైనారిటీ అభ్యర్థులు ఈ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కుట్టు మిషన్, పెట్టీ బిజినెస్, బైక్, ఈ-బైక్ వంటి స్వయం ఉపాధి పథకాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. జూలై 3 నుంచి జూలై 18 సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తులను స్వీకరిస్తామని వెల్లడించారు. మహిళలు, యువత స్వయం ఉపాధి సాధించి ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాలను అమలు చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండేలా ాదీవీమీ వ్యవస్థను రూపొందించినట్లు మంత్రి తెలిపారు.

## ఇన్నాళ్లూ ఖమేనీ భౌతిక కాయాన్ని ఎలా భద్రపరిచారో తెలుసా?

ఇరాన్ అత్యున్నత నేత అయతొల్లా అలీ ఖమేనీ మరణించిన నాలుగు నెలల తర్వాత ఆయన అంత్యక్రియల ప్రక్రియ ప్రారంభమైంది. అమెరికా-ఇజ్రాయెల్ దాడుల కారణంగా ఫిబ్రవరి 28న ఆయన కన్నుమూయగా, భద్రతా కారణాల దృష్ట్యా ఇప్పటి వరకు పార్థివ దేహాన్ని కోల్డ్ స్టోరేజ్‌లో భద్రపరిచారు. తాజాగా కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి రావడంతో, వారం రోజుల పాటు సాగే ఈ అంతిమ యాత్ర కోసం ఇరాన్ ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేసింది. జూలై 9న ఆయన స్వస్థలమైన మషద్‌లో ఖననం నిర్వహించనున్నారు. ఖమేనీ శవపేటిక శుక్రవారం నాటికి టెహ్రాన్‌లోని గ్రాండ్ మొసల్లా ప్రార్థనా సముదాయానికి చేరుకుంది. మూడు రోజుల పాటు ఇక్కడ ప్రజలు, ఉన్నతాధికారులు, సైనిక సిబ్బంది మరియు విదేశీ ప్రతినిధుల సందర్శనార్థం భౌతికకాయాన్ని ఉంచుతారు. ఆ తర్వాత పవిత్ర నగరం ఖోమ్‌లోనూ, ఇరాక్‌లోని నజాఫ్, కర్బలాల్లోనూ సంతాప కార్యక్రమాలు నిర్వహించి, చివరగా జూలై 9న మషద్‌లోని ఇమామ్ రెజా పుణ్యక్షేత్రంలో అంత్యక్రియలు పూర్తి చేస్తారు. ఈ కార్యక్రమాల్లో కోట్లాది మంది పాల్గొంటారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇస్లామిక్ సంప్రదాయాల ప్రకారం మరణించిన వారి శవాన్ని 24 గంటలలోపే ఖననం చేయాలి, అలాగే రసాయనాలతో ఎంబామింగ్ చేయడం కూడా నిషేధం. అయితే, ప్రస్తుత యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో ఇరాన్ అధినేత ఖమేనీ మృతదేహం విషయంలో మినహాయింపు తీసుకున్నారు. ఆయన పార్థివదేహాన్ని, ఆయన కుటుంబ సభ్యుల మృతదేహాలతో పాటు ఫోరెన్సిక్ మార్చురీలోని రిఫ్రిజిరేటెడ్ కోల్డ్ స్టోరేజ్‌లో (ఫ్రీజింగ్) భద్రపరిచారు.

## ప్రక్షాళన దిశగా బీజేపీ జాతీయ కార్యవర్గం.. అమిత్ షాతో అధ్యక్షుడు నితిన్ నబిన్ కీలక భేటీ..

భారతీయ జనతా పార్టీ కేంద్ర సంస్థాగత వ్యవస్థలో కీలక మార్పులు చోటుచేసుకునే సూచనలు కనిపిస్తున్నాయి. పార్టీ కొత్త కేంద్ర బృందం ఏర్పాటు, జాతీయ కార్యవర్గ పునర్వ్యవస్థీకరణ, సంస్థాగత బాధ్యతల కేటాయింపు వంటి అంశాలపై చర్చించేందుకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ గురువారం (జూన్ 02) కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ భేటీ రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది భారతీయ జనతా పార్టీ కేంద్ర సంస్థాగత వ్యవస్థలో కీలక మార్పులు చోటుచేసుకునే సూచనలు కనిపిస్తున్నాయి. పార్టీ కొత్త కేంద్ర బృందం ఏర్పాటు, జాతీయ కార్యవర్గ పునర్వ్యవస్థీకరణ, సంస్థాగత బాధ్యతల కేటాయింపు వంటి అంశాలపై చర్చించేందుకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ గురువారం (జూన్ 02) కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ భేటీ రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. పార్టీ వర్గాల సమాచారం ప్రకారం, అమిత్ షా నివాసంలో సుమారు మూడు గంటల పాటు ఈ సమావేశం కొనసాగింది. ఈ సమావేశానికి బీజేపీ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) బీఎల్ సంతోష్ కూడా హాజరయ్యారు. పార్టీ సంస్థాగత వ్యవహారాల్లో కీలక పాత్ర పోషిస్తున్న ఈ ముగ్గురు నేతల మధ్య జరిగిన చర్చల్లో కొత్త కేంద్ర బృందం రూపకల్పనతో పాటు భవిష్యత్ రాజకీయ వ్యూహాలపై కూడా సమగ్రంగా చర్చించినట్లు సమాచారం.

# సింగరేణి ఉన్నత పాఠశాలలో అంతరిక్ష విజ్ఞానంపై విద్యార్థులకు అవగాహన

మణుగూరు, జూలై 3 (తెలంగాణ పత్రిక):

సింగరేణి ఉన్నత పాఠశాల, పీవీ కాలనీలో శుక్రవారం 8వ, 9వ, 10వ తరగతి విద్యార్థులకు అంతరిక్ష విజ్ఞానంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హెచ్‌ఎం ఆర్. కళ్యాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఇస్రో మాజీ శాస్త్రవేత్త, మాజీ డిప్యూటీ డైరెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు అంతరిక్ష శాస్త్రంపై శాస్త్రీయ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అంతరిక్ష విజ్ఞానం ఆవిర్భావం, అభివృద్ధి, భారతదేశం సాధించిన అంతరిక్ష విజయాలు, ఉపగ్రహ ప్రయోగాలు, చంద్రయాన్, మంగళయాన్ వంటి ప్రతిష్ఠాత్మక కార్యక్రమాల గురించి విద్యార్థులకు సవివరంగా వివరించారు. అంతరిక్ష పరిశోధనల



ప్రాధాన్యతను తెలియజేస్తూ శాస్త్రీయ దృక్పథంతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు గంజి వెంకటనారాయణ సమాధానాలు ఇచ్చి వారి సందేహాలను నివృత్తి చేశారు. ఉత్తమ ప్రశ్నలు అడిగిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం ఆర్.



కళ్యాణి మాట్లాడుతూ విద్యార్థులు అంతరిక్ష విజ్ఞానంపై ఆసక్తి పెంచుకుని, గంజి వెంకటనారాయణను ఆదర్శంగా తీసుకుని భవిష్యత్తులో ప్రతిభావంతులైన శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు వేణు, మస్తానయ్య, రాజసింహ, మమత, లలితతో పాటు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓదెల మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష







-అభివృద్ధి పనులను గడువులోగా పూర్తి చేయాలి
-పీ.హెచ్.సీ లో నాణ్యమైన వైద్య సేవలు అందించాలి
-భూభారతి, మీ సేవ దరఖాస్తులను పెండింగ్ లేకుండా సకాలంలో పరిష్కరించాలి
-జూలై 15 లోపు ఇందిరమ్మ ఇండ్ల పెండింగ్ పనులు పూర్తి చేయాలి
-నిరుపయోగంగా ఉన్న ఐకెపి భవనాన్ని రెన్యువేషన్ పనులు పూర్తి చేసి ఉపయోగం లోకి తీసుకురావాలి

పెద్దపల్లి ,ప్రతినిధి జూలై-3 ( తెలంగాణ పత్రిక )

మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షశుక్రవారం ఓదెల మండలంలో కొలనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కొమిర గ్రామంలో భూభారతి దరఖాస్తుల వ్యవసాయ భూముల క్షేత్రస్థాయి పరిశీలన, నూతన తహసీల్దార్ కార్యాలయం, నిరుపయోగంగా ఉన్న ఐకేపీ భవనం, ఎంపీడీవో కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, ఇందిరమ్మ గృహాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, కొలనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసివైద్యులు, సిబ్బంది విధి సమయాలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన అన్ని రకాల మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని సూచించారు. అవసరమైన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన చికిత్స అందించాలని, ఆరోగ్య సేవలపై ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని స్పష్టం చేశారు.అనంతరం కొమిర గ్రామంలో భూభారతి ద్వారా వ్యవసాయ భూములకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అర్హులైన రైతుల దరఖాస్తులను నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని, భూ సమస్యల పరిష్కారంలో పారదర్శకత పాటించాలని అధికారులను ఆదేశించారు.ఓదెలలో నూతనంగా నిర్మించిన తహసీల్దార్ కార్యాలయాన్నిపరిశీలించిన కలెక్టర్, పెండింగ్‌లో ఉన్న చిన్నచిన్న పనులను వెంటనే పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని సూచించారు.నిరుపయోగంగా ఉన్న ఐకేపీ భవనాన్ని పునరుద్ధరించి, అవసరమైన మరమ్మత్తులు చేపట్టి కోర్టు భవనంగా వినియోగించే విధంగా తయారు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఎం.పీ.డీ.వో కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించిన కలెక్టర్ మండలంలో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులను 10 రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇతర అభివృద్ధి పనులన్నింటినీ ఈ నెలాఖరులోగా పూర్తి చేసేలా అధికారులు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు.తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, భూభారతి, మీ సేవ దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని, ఎలాంటి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం ఓదెల మండల కేంద్రంలోని ఇందిరమ్మ గృహాలను పరిశీలించారు లబ్ధిదారులు నూతి సరోజ, నూతి రజిత నిర్మించుకున్న 2 ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. ప్రభుత్వం నుంచి పూర్తిస్థాయిలో బిల్లులు అందడంతో సొంత ఇల్లు నిర్మించుకోవడం ఆనందంగా ఉందని లబ్ధిదారులు కలెక్టర్‌కు తెలిపారు.మండలంలో మంజూరైన ఇందిరమ్మ గృహాల నిర్మాణాన్ని వేగవంతం చేసి, అన్ని ఇళ్లను జులై 15 వరకు పూర్తి చేయించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పూర్తయిన ఇళ్లలో లబ్ధిదారులు గృహప్రవేశాలు నిర్వహించి ఆత్మవిశ్వాసంతో జీవనం సాగించేలా అవసరమైన సహకారం అందించాలని సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఓదెల తాహసిల్దార్ వనజ,ఎంపీడీవో అనిల్ రెడ్డి,సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# బసంత్‌నగర్‌లో ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను

## –ఆకస్మిక తనిఖీ నిర్వహించిన డీఎంహెచ్‌వో డా. వై. పవిత్ర





పెద్దపల్లి, ప్రతినిధి జులై 3 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి.డాక్టర్ వై. పవిత్ర శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బసంత్‌నగర్‌ను ఆకస్మికంగా సందర్శించి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డా. ఎం. శారళి సిబ్బందితో సమావేశమై పలు కీలక సూచనలు చేశారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాధులు, అలర్జీ, అంటు వ్యాధులు మలేరియా ఫైలేరియా డెంగ్యూ చిక్కును గునియా, రక్త విరోచనాలు నీళ్ల విరోచనాలు, హెపటైటిస్ టైఫాడ్ సంబంధిత కేసులపై ప్రత్యేక అప్రమత్తతతో పనిచేయాలని ఆశా కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటి సర్వే ద్వారా జ్వర గ్రస్తులను గుర్తించి రక్త పరీక్షలు సేకరించి వెంటనే ల్యాబ్లలో పరీక్షలు నిర్వహించి తగిన చికిత్సలు అందించాలని తెలిపారు.వర్షాకాలంలో సంభవించే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించి వారు వ్యాధులకు గురి కాకుండా తెలపాలని కోరినారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సహాయంతో ఎలాంటి అనారోగ్య సమస్యలు అయినా వెంటనే తగిన చికిత్సలు తీసుకోవాలని ప్రజలను కోరారు.ఆసుపత్రిలో నిర్వహిస్తున్న అన్ని రికార్డులు, రిజిస్టర్లు, నివేదికలను ఎప్పటికప్పుడు పూర్తి వివరాలతో నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా మాతా-శిశు ఆరోగ్య సేవలను మరింత మెరుగుపరిచి గర్భిణులు, చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు అందించాలని. నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రభుత్వ ఆరోగ్య సేవల నాణ్యతను పెంపొందించేందుకు ప్రతి సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.ఈ ఆకస్మిక తనిఖీలో వైద్యాధికారి డా. ఎం. శారళి, ఆరోగ్య సిబ్బంది ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# అనారోగ్యంతో రువ్వి సర్పంచ్ నక్క మల్లేష్ మృతి

ముధోల్: 03జూలై(తెలంగాణ పత్రిక)



అనారోగ్యంతో ముథోల్ మండలంలోని రువ్వి గ్రామ సర్పంచ్ నక్క మల్లేష్ శుక్రవారం హైదరాబాద్ లో కన్నుమూశారు.కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.నక్క మల్లేష్ ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి కృషి చేసిన ప్రజాప్రతినిధిగా గుర్తింపు పొందారు.ఆయన ఆకస్మిక మృతి వార్తతో రువ్వి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.విషయం తెలుసుకున్న ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు, గ్రామస్థులు ఆయన మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. మల్లేష్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి కుటుంబానికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.రేపు రువ్వి గ్రామంలో అంత్యక్రియలు జరుగుతాయని గ్రామస్తులు తెలిపారు.

# తాళ్లపల్లి రైస్ మిల్లులో అగ్నిప్రమాదం: రూ.90 లక్షల పత్తి గింజలు దగ్ధం



ఇల్లంతకుంట జూలై 3 తెలంగాణ పత్రిక



ఇల్లంతకుంట మండలంలోని తాళ్లపల్లి రైస్ మిల్లులో మంగళవారం అగ్నిప్రమాదం జరిగింది. మిల్లులో నిల్వచేసిన 2500 క్వింటాళ్ల పత్తి గింజలు పూర్తిగా దగ్ధమయ్యాయి. వీటి విలువ సుమారు రూ. 90 లక్షలు ఉంటుందని యజమాని తెలిపారు.గింజల రాపిడి వల్ల మంటలు చెలరేగినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలార్పారు. మంటలు భారీగా ఎగిసిపడినా, పక్కనే ఉన్న ధాన్యం బస్తాలకు ఎలాంటి నష్టం వాటిల్లలేదు. పత్తి గింజలు మాత్రమే పూర్తిగా కాలిపోయాయి. ఎస్సై అశోక్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పారిశుద్ధ్యం లోపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

–డీఎల్ పీవో లక్ష్మణ్



ముధోల్:03జూలై(తెలంగాణ పత్రిక)

పారిశుద్ధ్యం లోపించకుండా గ్రామాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని డీఎల్ పీవో లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం డ్రై డేలో భాగంగా మండలంలోని విట్టోలి గ్రామంలో ఆకస్మికంగా తనిఖీలు చేశారు.ఈ సందర్భంగా గ్రామంలోని కాలనీలో తిరుగుతూ శానిటేషన్ ను పరిశీలించారు. పల్లె ప్రగతి పనులు, తడి పొడి చెత్త నిర్వహణ, సెగ్రిగేషన్ షెడ్, స్మశాన వాటిక, హరితహారం లో నర్సరీల మొక్కల పెంపకం వాటి నిర్వహణపై గురించి పంచాయతీ కార్యదర్శి రాజును అడిగి తెలుసుకున్నారు. అనంతరం డిఎల్పిఓ మాట్లాడుతూ సిజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిసరాలు పరిశుభ్రతను పాటించాలని సూచించారు. పంచాయతీ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రుచిత – దిగంబర్, ఉప సర్పంచ్ శివరాజ్ లు ఉన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## అధికారుల పరిచయ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు నిమ్మల తిరుపతి గౌడ్



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 3**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా నియమికులైన నిమ్మల తిరుపతి గౌడ్ శుక్రవారం రోజున గంభీరావుపేట మండల కేంద్రంలో ప్రభుత్వ అధికారులైన తహసీల్దార్ మారుతి రెడ్డి ఎంపీడీవో రాజేందర్ మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి వినిల్ రెడ్డి ఎస్సై శ్రీకాంత్ లను మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువాతో సత్కారించి పరిచయాలు జరుపుకొన్నారు అధికారులు నూతనంగా నియామకమైన కాంగ్రెస్ మండల అధ్యక్షులు నిమ్మల తిరుపతి గౌడ్ కు శుభాకాంక్షలు తెలియజేశారుద ఈ సందర్భంగా నిమ్మల తిరుపతి గౌడ్ మాట్లాడుతూ, మండల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ అధికారులతో సమన్వయంతో పనిచేస్తానని తెలిపారు ప్రజలకు మెరుగైన సేవలు అందేలా కృషి చేస్తూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తానని తిరుపతి పేర్కొన్నారు ఈకార్యక్రమంలో పార్టీ సివియర్ నాయకులు యెల్ల బాలకిషన్ యండి అక్బర్, లక్ష్మి నారాయణ గౌడ్, కిషన్ గౌడ్,బంగ్ల రాజు గౌడ్, మహారాష్ట్ర దేవయ్య, పార్టీ సోషల్ మీడియా గౌరి శంకర్, దేశెట్టి రాజశేఖర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు లక్కం నాంపల్లి , ఏఎంసి డైరెక్టర్ ఎడబోయిన ప్రభాకర్ యువ నాయకులు వినోద్ లక్కం బాబు టేకుమల్ల ప్రవీణ్ యండి తజోద్దీన్ మరియు తదితరులు పాల్గొన్నారు,

## ఓటర్ జాబితపై అవగాహన సదస్సు

**ముధోల్: 03జూలై(తెలంగాణ పత్రిక)**



ఓటర్ జాబితాను పారదర్శకంగా, పకడ్బందీగా రూపొందించేందుకు ఎన్నికల సంఘం (ఎస్ఐఆర్) ప్రక్రియ ను చేపట్టింది. శుక్రవారం మండల కేంద్రమైన ముధోల్ లోని పంచాయతీ కార్యాలయంలో అవగాహన సమావేశం నిర్వహించారు.స్థానిక సర్పంచ్ షబానా ఎజాజ్ ఉద్దీన్,ఈ ఓ అన్వర్ అలీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో రెవెన్యూ సిబ్బంది, వార్డు సభ్యులు, గ్రామస్థాయి సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ఎన్నికల సంఘం లక్ష్యమని తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతం చేయాలంటే క్షేత్రస్థాయిలో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ల వివరాల్లో మార్పులు, పేర్ల చేర్పులు, తొలగింపులకు సంబంధించిన అంశాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించాలని, ఓటరు జాబితాలో అర్హులైన ఒక్కరూ మిగిలిపోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఓటు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన విలువైన హక్కు అని, పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపకల్పనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ కోరి లావణ్య సాయినాథ్ రెవిన్యూ, అంగన్వాడీ, ఆశవర్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తిరుపతిని సన్మానించిన ఏఎంసి డైరెక్టర్ ప్రభాకర్

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 3**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా నూతన ంగా నియామకమైన నిమ్మల తిరుపతి గౌడ్ ని ఏఎంసి డైరెక్టర్ ఎడబోయిన ప్రభాకర్ శాలువాతో సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు అనం తరం ప్రభాకర్ మాట్లాడుతూ నూతనంగా నియమం పడ్డ అధ్యక్షుడితో మండలంలో కాంగ్రెస్ నూతన ఉత్తేజంతో ముందుకు సాగేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేయడానికి అధ్యక్షులు కృషి చేయాలని చేస్తారని ఆశిస్తూ వారికి నా యొక్క సహకారాలు అందించడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉంటానని తెలిపారు.

## జగిత్యాల జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశా) సమావేశం

**-ఎంపీ ధర్మపురి అరవింద్ జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం**

**-కంద్ర ప్రభుత్వ పథకాల పనులు గడువులోగా పూర్తి చేయాలి**

**జగిత్యాల, జూలై 3 (తెలంగాణ పత్రిక):**





అమృత్ 2.0 స్వచ్ఛ భారత్ మిషన్ 15 వ ఆర్థిక సంఘం జాతీయ ఆరోగ్య మిషన్ ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పీఎం శ్రీ పీఎం కుసుమ్ జాతీయ రహదారులు తదితర కేంద్ర ప్రభుత్వ పథకాల కింద చేపడుతున్న అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జగిత్యాల సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అదనపు ఎస్పీ చేతన్ నితిన్ అదనపు కలెక్టర్ రాజ గౌడ్ లతో కలిసి నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశా) సమావేశంలో వివిధ శాఖల అధికారులు కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు పురోగతి సంబంధిత శాఖల అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ అమృత్ 2.0 కింద చేపట్టిన తాగునీటి సరఫరా పనులను క్షేత్ర స్థాయిలో మరింత వేగవంతం చేయాలని సూచించారు. గత దిశా సమావేశంలో పెండింగ్ పనులు జూన్ 2026 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించినప్పటికీ పనులు ఆశించిన స్థాయిలో పూర్తి కాలేదన్నారు. పనులు చేపడుతున్న ఏజెన్సీలతో అధికారులు నిరంతరం సమన్వయం చేసుకుంటూ నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే ఏజెన్సీలకు వెంటనే నోటీసులు జారీ చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ యూ.ఐ.డీ.ఎఫ్.15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన పనులు ఎట్టి పరిస్థితుల్లోనూ నిలిచిపోకూడదన్నారు. కాంట్రాక్టర్లపై అధికారులు సమర్థవంతమైన పర్యవేక్షణ కొనసాగించాలని గడువులోగా పనులు పూర్తి కాకపోతే సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులను పూర్తి స్థాయిలో వినియోగించి ప్రజలకు ప్రయోజనం చేకూరేలా చూడాలని సూచించారు. సకాలంలో పనులు పూర్తి చేయకపోతే కేంద్ర నిధులు కోల్పోయే ప్రమాదం ఉందని తద్వారా జిల్లా అభివృద్ధి దెబ్బతింటుందని అన్నారు. గ్రామీణ పట్టణ స్థానిక సంస్థల్లో 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగంపై ఫిర్యాదులు అందుతున్నాయని తెలిపారు. పనులు పూర్తయినప్పటికీ రాజకీయ కారణాలతో బిల్లులు పెండింగ్‌లో ఉంచుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయని పూర్తయిన పనులకు రాజకీయ ప్రమేయం లేకుండా వెంటనే బిల్లులు చెల్లించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 14 నుంచి 15 సంవత్సరాల వయస్సు గల బాలికలకు హెచ్.పీ.వీ. టీకాల కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని అన్నారు. 10 వేల మంది బాలికలకు టీకాలు వేయాలనే లక్ష్యం ఉండగా ఇప్పటి వరకు 3,300 మందికి మాత్రమే టీకాలు అందినట్లు పేర్కొంటూ ప్రత్యేక కార్యాచరణతో లక్ష్యాన్ని సాధించాలని ఆదేశించారు. మంజూరైన అన్ని ఆరోగ్య ఉపకేంద్రాల నిర్మాణ పనులను వీలైనంత త్వరగా ప్రారంభించాలని తెలిపారు. ఆర్మూర్ జగిత్యాల నిజామాబాద్ నాలుగు లేన్ల జాతీయ రహదారికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని కాంట్రాక్టర్ ఎంపిక ప్రక్రియ తుది దశలో ఉందన్నారు. మరో రెండు నెలల్లో పనులు ప్రారంభమయ్యే అవకాశమున్నందున అప్పటిలోగా పెండింగ్‌లో ఉన్న సుమారు 1,200 ఎకరాల భూసేకరణ పూర్తిచేయాలని అధికారులను తెలిపారు. జగిత్యాలలో కేంద్ర విద్యాలయం ఏర్పాటుకు తప్పనిసరిగా 10 ఎకరాల భూమిని కేటాయించాలని సూచించారు. ఈ సమావేశంలో దిశ కమిటీ సభ్యులు ఏ.భిక్యా నాయక్ పాత రమేష్ వడ్డేపల్లి శ్రీనివాస్ ఎర్ర లక్ష్మీ డీఆర్‌డీఓ రఘువరన్ జిల్లా పరిషత్ సీఈఓ గౌతమ్ రెడ్డి జిల్లా అధికారులు మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా చెట్టుపెల్లి బాధ్యతలు

**-ఘనంగా సన్మానించిన అంబేద్కర్ సంఘం**

**మంగపేట,జూలై ,03(తెలంగాణ పత్రిక)**



మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా నియమితులైన చెట్టుపెల్లి వెంకటేశ్వ ర్లును తెలంగాణ అంబేద్కర్ సంఘం మంగపేట మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు యెంపెల్లి వీరాస్వామి మరియు ప్రధాన కార్యదర్శి బోడ రామచంద్రం అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు ఎడ్ల నరేష్, సబ్ డివిజన్ అధ్యక్షులు బసరికాని హరికృష్ణ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీకి, దళిత వర్గాలకు విడదీయలేని అనుబంధం ఉందని పేర్కొన్నారు. 1952 నుండి ఇప్పటివరకు సుదీర్ఘ చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీలో, మంగపేట మండల అధ్యక్షునిగా దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి అవకాశం కల్పించడం అభినందనీయమని వారు అభిప్రాయ పడ్డారు. ఉన్నత విద్యావంతుడు, మృదుస్వ భావి అయిన చెట్టుపెల్లి వెంకట ేశ్వర్లును అధ్యక్షు నిగా నియమించడం పట్ల మం డలంలోని దళిత, ప్రజా సంఘాలు మరియు అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపా రు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మండల వ్యవస్థాపకులు పగిడిపల్లి వెంకటేశ్వర్లు, గంగెర్ల రాజారత్నం, పళ్ళికొండ యాదగిరి, డివిజన్ నాయకు లు మొద్దుగు బాబు, మండల నాయకులు ముత్యాలు, భానుచందర్, దాసరి ఎల్లన్న, బసరికాని హరికృష్ణ, బూర్గుల సతీష్, రవి, మైప లాలయ్య, శశి, యెంపెల్లి మల్లేష్, కమలాపురం గ్రామ అధ్యక్షులు దాసరి బుజ్జి, సీనియర్ నాయకులు గులగాట్టు విజయారావు, బోర్ నర్సాపూర్ గ్రామ అధ్యక్షులు నర్సయ్య, తిమ్మంపేట గ్రామ అధ్యక్షులు దుర్గం శివప్రసాద్, ప్రధాన కార్యదర్శి బోడ శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## వచ్చేది ఏ ఎన్నికైనా ఎగిరేది గులాబీ జెండానే: మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

**తెలంగాణ పత్రిక దమ్మపేట జూలై 3**

దమ్మపేట: వచ్చేది ఏ ఎన్నికైనా అశ్వారావుపేట నియోజకవర్గంలో ఎగిరేది గులాబీ జెండానేనని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు ధీమా వ్యక్తం చేశారు. దమ్మపేట మండలం లచ్చాపురం గ్రామంలో బీఆర్ఎస్ మహిళా నాయకురాలు యట్ల వెంకమ్మ నివాసానికి ఆమె ఆహ్వానం మేరకు మెచ్చా నాగేశ్వరరావు వెళ్లారు. ఈ సందర్భంగా స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన ఆత్మీయంగా మాట్లాడారు. స్థానిక రాజకీయ పరిణామాలపై చర్చించారు.



**నాయకులకు, కార్యకర్తలకు కీలక సూచనలు:**

సమిష్టి కృషే లక్ష్యం: పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ సమిష్టిగా, సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు.

ఓట్ల తొలగింపుపై అప్రమత్తత: ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా అర్హులైన, నిజమైన ఓటర్ల ఓట్లు తొలగించకుండా ప్రతి బీఆర్ఎస్ నాయకుడు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. బీఎల్ఏల నిరంతర పర్యవేక్షణ: బూత్ లెవెల్ ఏజెంట్లను (బిఎల్ ఏ) ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ, ఓటర్ల జాబితాను సరిచూసుకోవాలని ఆదేశించారు.

"కష్టకాలంలో పార్టీ కోసం నిలబడ్డ ప్రతి ఒక్కరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటాం. భవిష్యత్తులో కష్టపడి పనిచేసే నాయకులకు, కార్యకర్తలకు పార్టీలో ఖచ్చితంగా మంచి అవకాశాలు లభిస్తాయి." మెచ్చా నాగేశ్వరరావు ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణానికి స్థల సేకరణ

**- భూ యజమానులతో రెవెన్యూ, రైల్వే అధికారుల చర్చలు**

**మేడ్చల్, జూన్ 3 తెలంగాణ పత్రిక**

మేడ్చల్ మండల పరిధిలో రవాణా సౌకర్యాలను మరింత మెరుగుపరిచేందుకు అధికారులు అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా మేడ్చల్ మండలంలోని ప్రముఖ కూడలి అయిన అయోధ్య చౌరస్తా సమీపంలో అండర్ గ్రౌండ్ రైల్వే బ్రిడ్జి నిర్మాణానికి ముమ్మర ఏర్పాట్లు సాగుతున్నాయి. ఈ ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను రెవెన్యూ మరియు రైల్వే అధికారులు వేగవంతం చేశారు. గురువారం బ్రిడ్జి నిర్మాణ ప్రాంతంలో రైల్వే ల్యాండ్ అక్విజిషన్ జనరల్ కన్సల్టెంట్ రాఘవేందర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ చందన్, మరియు జీపీఓ లక్ష్మీకాంత్ లు పర్యటించారు. బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన స్థలాలను పరిశీలించిన అధికారులు, స్థానిక భూ యజమానులతో మాట్లాడారు.

**నష్టపరిహారం అందిస్తాం: అధికారులు**

**:**

ఈ సందర్భంగా అధికారులు భూ యజమానులతో మాట్లాడుతూ, అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణం వల్ల స్థానికంగా ట్రాఫిక్ సమస్యలు శాశ్వతంగా తొలిగిపోతాయని



వివరించారు. ఈ ప్రాజెక్టు కోసం భూములు ఇచ్చి సహకరించాలని వారు కోరారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం భూములు కోల్పోతున్న యజమానులందరికీ తగిన నష్టపరిహారం సకాలంలో అందేలా చూస్తామని అధికారులు ఈ సందర్భంగా స్పష్టమైన హామీ ఇచ్చారు.

# తెలంగాణ సాయుధ పోరాట యోధుడు ఠాను నాయక్ ఆశయాలు చిరస్మరణీయం

**-ఠాను నాయక్ విగ్రహావిష్కరణకు గిరిజనులు, ఉద్యమకారులు సహకరించాలిం**
**-జాటోత్ సురేష్ నాయక్...**

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :



తెలంగాణ సాయుధ పోరాటంలో భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం అణగారిన వర్గాలను, ముఖ్యంగా గిరిజనులను చైతన్యపరుస్తూ పోరాడిన అమరవీరుడు ఠాను నాయక్ త్యాగాలు, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శప్రాయమని తొర్రూరు మండల గిరిజన నాయకుడు జాటోత్ సురేష్ నాయక్ అన్నారు. ఆయన శుక్రవారం తొర్రూర్ లోనీ ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.. ప్రజల హక్కుల సాధన, సామాజిక న్యాయం, సమానత్వం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయుల్లో ఠాను నాయక్ ఒకరని పేర్కొన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో గిరిజనుల హక్కుల కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఇలాంటి మహనీయుల చరిత్రను భావితరాలకు పరిచయం చేయడం సమాజ బాధ్యత అని, యువత వారి జీవితాలను ఆదర్శంగా తీసుకొని సామాజిక చైతన్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తెలంగాణ విమోచన పోరాటంలో గిరిజన యోధుల పాత్రను చరిత్రలో మరింతగా నిలబెట్టే ఉద్దేశంతో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సహకారంతో తొర్రూరులో ఠాను నాయక్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు గిరిజన సంఘాల ప్రతినిధులు, మేధావులు, ఉద్యమకారులు, ప్రజాప్రతినిధులు, యువత, ప్రజాసంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సహకరించాలని జాటోత్ సురేష్ నాయక్ కోరారు. ఠాను నాయక్ ఆశయాలు సమాజంలో స్ఫూర్తిని నింపుతూ, సామాజిక న్యాయం కోసం జరిగే ఉద్యమాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు...

# దమ్మపేటలో ఘనంగా ప్రపంచ మెకానిక్ డే వేడుకలు

**-తెలంగాణ మోటార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ**

తెలంగాణ పత్రిక దమ్మపేట, జూలై 3





ప్రపంచ మెకానిక్ డే సందర్భంగా దమ్మపేట మండల కేంద్రంలో తెలంగాణ మోటార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎస్.కే. మస్తాన్ నేతృత్వంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సై రాజేష్ కుమార్ యూనియన్ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని, వాహనాలు నడిపే సమయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనల అమలు ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉప సర్పంచ్ పగడాల రాంబాబు, ఆంగోతు శ్రీను మాట్లాడుతూ మోటార్ మెకానిక్‌లు సమాజానికి అందిస్తున్న సేవలు అమూల్యమైనవని పేర్కొన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని, వారి సంక్షేమానికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. మాజీ సర్పంచ్ దారా యుగందర్ మాట్లాడుతూ మెకానిక్ వృత్తి ఎంతో కష్టంతో కూడుకున్నదని, కార్మికులను గౌరవంగా చూడాలని అన్నారు. వారి సమస్యల పరిష్కారానికి అవసరమైనప్పుడు ముందుండి సహకరిస్తానని తెలిపారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన ఎస్సై రాజేష్ కుమార్, సర్పంచ్, ఉప సర్పంచ్ పగడాల రాంబాబు, ఆంగోతు శ్రీను, మాజీ సర్పంచ్ దారా యుగందర్ లను తెలంగాణ మోటార్ వర్కర్స్ యూనియన్ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లోకేష్, కడార్ల శ్రీనివాసాచారి, రొక్కాల అనిల్ కుమార్, నందిగం పాండు, జానీ, బాజీ, నవీన్, భాను తదితర యూనియన్ సభ్యులు, మెకానిక్‌లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# రామవరంలో అడుగడుగునా బురదగుంటలు..
# బడి ముంగిట విద్యార్థులకు తప్పని అవస్థలు

**-తాత్కాలికంగా నీటిని మళ్లించి దారి ఏర్పాటు చేసిన ఉపాధ్యాయులు**
**-హైస్కూల్ గేటు వద్ద సీసీ రోడ్డు నిర్మించాలని రామవరం పరిరక్షణ కమిటీ డిమాండ్**

కొత్తగూడెం, జూలై 3 (తెలంగాణ పత్రిక):





రామవరం ప్రాంతంలో ఇటీవల కురుస్తున్న వర్షాలకు అడుగడుగునా బురదగుంటలు ఏర్పడి ప్రజలు, ముఖ్యంగా పాఠశాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రామవరం ప్రభుత్వ హైస్కూల్ ప్రధాన ద్వారం వద్ద వర్షపు నీరు నిలిచిపోవడంతో విద్యార్థులు పాఠశాలకు చేరుకోవడం కష్టంగా మారింది. విద్యార్థుల ఇబ్బందులను గమనించిన పాఠశాల ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో స్వయంగా ముందుకు వచ్చి గేటు వద్ద నిలిచిన నీటిని దారి మళ్లించి, పిల్లలు నడిచేందుకు తాత్కాలికంగా మార్గాన్ని ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయుల ఈ సేవాభావాన్ని స్థానికులు, తల్లిదండ్రులు అభినందించారు. "మన బడి -- మన బాధ్యత" అనే భావనతో ఉపాధ్యాయులు చేసిన ఈ చర్య విద్యార్థుల పట్ల వారి అంకితభావానికి నిదర్శనమని పలువురు పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాల్సిన పాఠశాల ముంగిటే ఇలాంటి పరిస్థితులు ఉండటం బాధాకరమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రామవరం ఆరో డివిజన్‌లో అనేక చోట్ల రహదారులు గుంతలమయంగా మారి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని, బడికి వెళ్లే చిన్నారులు ప్రతి రోజూ ప్రమాదకర పరిస్థితుల్లోనే ప్రయాణిస్తున్నారని రామవరం పరిరక్షణ కమిటీ పేర్కొంది. రామవరం ప్రభుత్వ హైస్కూల్ గేటు వెలుపల నుంచి పాఠశాల ఆవరణ వరకు తక్షణమే సీసీ రోడ్డును నిర్మించాలని, ప్రభుత్వ పాఠశాలలకు సింగరేణి యాజమాన్యం మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని కమిటీ విజ్ఞప్తి చేసింది. అలాగే సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి కార్పొరేషన్ నిధులతో వెంటనే సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని రామవరం పరిరక్షణ కమిటీ డిమాండ్ చేసింది.

# విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిధి జూలై 03:



డివిజనల్ ఇంజనీర్, ములుగు వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉన్నందున ప్రజలు, రైతులు మరియు వినియోగదారులు విద్యుత్ భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని డివిజనల్ ఇంజనీర్ (ఆపరేషన్), టీజీఎన్‌పీడీసీఎల్, ములుగుకన్నా రాజు విజ్ఞప్తి చేశారు.

**ప్రజలు పాటించాల్సిన ముఖ్యమైన జాగ్రత్తలు.**

తడి చేతులతో మోటార్ స్టార్టర్లను లేదా ఇతర విద్యుత్ పరికరాలను ఆన్/ఆఫ్ చేయరాదు. సర్వీస్ వైర్లకు అతుకులు లేకుండా, నాణ్యమైన వైర్లనే ఉపయోగించాలి. పగిలిన స్విచ్‌లు, దెబ్బతిన్న ప్లగ్‌లు వెంటనే మార్చాలి. విద్యుత్ పరికరాలకు మరమ్మతులు చేసే ముందు తప్పనిసరిగా మెయిన్ స్విచ్‌ను ఆఫ్ చేయాలి. తెగిపోయిన విద్యుత్ తీగలను ఎట్టి పరిస్థితుల్లోనూ తాకరాదు. వెంటనే సంబంధిత విద్యుత్ సిబ్బందికి, సమీప సబ్‌స్టేషన్‌కు లేదా 1912 టోల్-ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలి. విద్యుత్ స్తంభాలు, స్టే వైర్లు మరియు ట్రాన్స్‌ఫార్మర్లకు పశువులను కట్టరాదు. ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఫ్యూజ్‌లు పోయినప్పుడు సొంతంగా వేయడానికి ప్రయత్నించరాదు. వెంటనే విద్యుత్ శాఖ సిబ్బందికి లేదా 1912కు సమాచారం ఇవ్వాలి. అడవి జంతువుల నుండి పంటలను కాపాడేందుకు పొలాల కంచెలకు విద్యుత్ ప్రవహింపజేయరాదు. ఇది ప్రాణాపాయం కలిగించడమే కాకుండా చట్టరీత్యా నేరం. ఎలక్ట్రికల్ లైన్ల కింద బోర్లు వేయరాదు. బోరు మోటార్లను మరమ్మతుల కోసం పైకి తీసేటప్పుడు సమీప విద్యుత్ లైన్లకు తగలకుండా అత్యంత జాగ్రత్త వహించాలి. తడి బట్టలు ఆరబెట్టేందుకు ఇనుప రాడ్లు లేదా ఇనుప దండాలు ఉపయోగించరాదు. ప్లాస్టిక్ తాడులను మాత్రమే ఉపయోగించాలి. విద్యుత్ ప్రవాహాన్ని ఉపయోగించి చేపలు పట్టరాదు. ఇది ప్రాణాపాయంతో పాటు చట్టరీత్యా నేరం. చెడిపోయిన విద్యుత్ పరికరాలను సొంతంగా మరమ్మతు చేయకుండా అర్హత కలిగిన ఎలక్ట్రిషియన్‌తోనే మరమ్మతు చేయించుకోవాలి. లూజ్‌గా ఉన్న విద్యుత్ తీగలను కర్రలతో పైకి లేపే ప్రయత్నం చేయరాదు. వెంటనే సంబంధిత విద్యుత్ అధికారులకు లేదా 1912కు సమాచారం అందించాలి. నాసిరకం లేదా అతుకులు ఉన్న సర్వీస్ వైర్లను ఉపయోగించరాదు. అడవి జంతువుల వేట కోసం విద్యుత్ వినియోగించడం అత్యంత ప్రమాదకరమైన చర్య. ఇది మీకు, మీ తోటి వారికి ప్రాణహాని కలిగించడమే కాకుండా చట్టరీత్యా నేరం. ప్రజల అప్రమత్తత, విద్యుత్ భద్రతా నియమాల పట్ల అవగాహనతోనే విద్యుత్ ప్రమాదాలను పూర్తిగా నివారించవచ్చని, ప్రతి ఒక్కరూ విద్యుత్ శాఖకు సహకరించాలని డివిజనల్ ఇంజనీర్ (ఆపరేషన్), టీజీఎన్‌పీడీసీఎల్, ములుగు విజ్ఞప్తి చేశారు. "విద్యుత్ భద్రత -- మన బాధ్యత... ప్రాణ రక్షణ మన చేతుల్లోనే ఉంది."

# ప్రభుత్వ పాఠశాలలో ఏఐ డిజిటల్ లెర్నింగ్ పై శిక్షణ




గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 3

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అన్న అక్క మెంటార్షిప్ – ఏఐ, డిజిటల్ లెర్నింగ్ టీచింగ్ ఇంటర్నెట్ షిప్ ప్రోగ్రాంను గంభీరావుపేటలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి.విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను అదునాతన సాంకేతిక ప్రపంచానికి సంసిద్ధం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఐదో సెమిస్టర్ విద్యార్థులు పాఠశాల విద్యార్థులకు ఏఐ, డిజిటల్ లెర్నింగ్ పై మార్గ దర్శనం చేస్తారని అన్నారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ డిగ్రీ కళాశాల విద్యార్థులు పాఠశాల విద్యార్థులకు ఏఐ టూల్స్ అప్లికేషన్స్, కోడింగ్, పైథాన్ లాంగ్వేజ్, డిజిటల్ లర్నింగ్ వంటి అంశాలపై మార్గ దర్శనం చేయడం మంచి పరిణామం అన్నారు. కళాశాల నోడల్ అధికారులు డాక్టర్ శ్రవణ్ కుమార్ అదివిష్ణు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎగువ మానేరు కోసం ముఖ్యమంత్రికి వినతి పత్రం అందించిన మంగళి చంద్రమౌళి

**-మానేరు పరిరక్షణ పోరాట సమితి ఆధ్వర్యంలో**





గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 3

తెలంగాణ రాష్ట్ర సచివాలయం హైదరాబాదులో ఎగువ మానేరు పరిరక్షణ పోరాట సమితి ఆధ్వర్యంలో గురువారం రోజున మంగలి చంద్రమౌళి అధ్యక్షతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీటిపారుదల శాఖ ఉత్తంకుమార్ రెడ్డి ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జిల్లా ఇన్చార్జి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు నర్మాల ఎగువ మానేరు పరిరక్షణ పోరాట సమితి చంద్రమౌళి అధ్యక్షతన మానేరుకు నిధులు కేటాయించి మరమ్మత్తు పనులు చేపట్టాలని మానేరు పరివాహక ప్రాంత ప్రజలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని విజ్ఞప్తి చేస్తూ సచివాలయంలో వినతి పత్రం అందించారు.

# తారక రామానగర్ అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాస కార్యక్రమం





జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 3

తారక రామా నగర్ అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం కార్యక్రమంలో భాగంగా నూతనంగా వచ్చే పిల్లలకు స్వాగతం పలుకుతూ యూనిఫామ్ పంపిణీ, అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్ర నిర్వాహకులు మాట్లాడుతూ తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని కేంద్ర నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య లక్ష్మి కమిటీ మెంబర్స్ అంగన్వాడి టీచర్ వనిత,ఆయా మౌనిక, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం
GENERAL NEWS


## రహదారి దుస్థితిపై ఉద్యమ కారుని భిక్షాటన



ముధోల్: 03జూలై(తెలంగాణ పత్రిక)

కుబీర్ మండలంలోని గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే రహదారులను ప్రమాదకరంగా, గుంతల మయంగా ఏర్పడడంతో తెలంగాణ ఉద్యమకారుడు కొత్తూరు శంకర్ బిక్షటన చేస్తూ రోడ్లను బాగు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని మాలేగాం, సోనారి, కుప్టి, వర్ని,అంతర్నీ, వాయి లింగి,పార్డి(బీ),చాత. హల్దా,రంగశివుని తాండ, సాంగ్వి, డోదర్న, సిరిపెల్లి, ఫాఖిర్ నాయక్ తండా తోపాటు కుబీర్ నుండి వెళ్లే రోడ్లు గుంతల మయమై అద్వానంగా తయారయ్యాయి. రహదారులను బాగు చేయాలని తెలంగాణ ఉద్యమకారుడు కొత్తూరు శంకర్ గతంలో అధికారులకు,నాయకులకు వినతి పత్రాలు అందించిన ఫలితం లేకుండా పోయింది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు లేకపోవడం వల్ల రోడ్లు వేయలేకపోతున్నామని పలువురు రాజకీయ నాయకుడు తెలుపగా శుక్రవారం మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలు, మార్కెట్ లో ఉన్న దుకాణాల్లో రోడ్డుపైన భిక్షాటన చేయడం చేశారు.భిక్షాటన చెయ్యగా వచ్చిన డబ్బులను తసిల్దార్ ఆఫీస్ కు వెళ్లి ఆ డబ్బులను ప్రభుత్వానికి చేరవేయాలని కోరడం జరిగింది.తహసిల్దార్ గారు వినతి పత్రాన్ని తీసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించే రహదారులకు బాగు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏంఎస్ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాడేకర్ మహేశ్వర్ పాల్గొన్నారు.

## ముస్తఫానగర్ లో అంజన్న స్వామి ఆలయానికి భూమి పూజ



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 3

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామంలో శుక్రవారం రోజున అంజనేయ స్వామి ఆలయాన్ని నూతనంగా నిర్మించడానికి సర్పంచ్ బండ సుకన్య ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సివంది దేవేందర్ వార్డు సభ్యులు వీరబోయిన రమేష్ దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ మాజీ వార్డు సభ్యులు బండ రమేష్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల అధ్యక్షులు ప్రసాదరావు మాజీ ఉపసర్పంచ్ శివరాత్రి నరసయ్య గ్రామ పెద్దలు శివాని దేవయ్య కుడుకల తిరుపతి సుద్దాల సత్తయ్య చిలుక అంజయ్య బండ రవికుమార్ బండ దేవయ్య మాజీ వార్డు సభ్యులు కొక్కు వెంకటి కంటే వెంకటి బిజెపి నాయకులు కొక్కు దేవేందర్ యాదవ్ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఐలేని నర్సింగరావు కాంగ్రెస్ నాయకులు కూడెల్లి ప్రవీణ్ గౌరీ గారి నాగరాజు గౌడ్ అన్ని కుల సంఘాలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ నిల్వ కేంద్రాలకు తరలింపు ప్రక్రియను వేగవంతం చేయాలి :: అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది జూలై 03:



సిఎంఆర్ నిల్వ కేంద్రాలకు తరలింపు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి సంబంధిత అధికారులను ఆదశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, ఎఫ్‌సీఐ జనరల్ మేనేజర్ నేత్ర ప్రకాష్, సంబంధిత అధికారులతో ధాన్యం నిల్వ కేటాయింపుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని నిర్ణీత ప్రమాణాల ప్రకారం సిఎంఆర్ ను నిల్వ కేంద్రాలకు తరలించే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ధాన్యం నిల్వ, రవాణా, మిల్లింగ్ ప్రక్రియల్లో ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్లు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేస్తూ ధాన్యం సి ఎం ఆర్ నిర్వహణలో పారదర్శకత పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారి ఫైజల్ హుస్సేన్, డి ఎం కృష్ణవేణి, డిటి సి యస్ విజయ్ కుమార్, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**-ముందస్తు చర్యలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన...**

**-జిల్లా కలెక్టర్ బోర్ఘడే హేమంత్ సహదేవరావు.**

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది జూలై 03:

జిల్లాలో కురిసే వర్షాలు, సంభవించే విపత్తు పరిస్థితుల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బోర్ఘడే హేమంత్ సహదేవరావు సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ బోర్ఘడే హేమంత్ సహదేవరావు వర్షాల పరిస్థితులు, ముందస్తు జాగ్రత్తలు, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన చర్యలపై టెలి కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. భారీ వర్షాల సమయంలో లోతట్టు ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు, వాగులు, వంకలు, చెరువుల పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక అప్రమత్తత అవసరమని తెలిపారు. ఎక్కడైనా వరద ముప్పు ఏర్పడే అవకాశం ఉంటే ముందుగానే చర్యలు చేపట్టి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు అధికారులు అందుబాటులో ఉండి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. వర్షాల ప్రభావిత ప్రాంతాల్లో అవసరమైన సహాయక చర్యలు, అత్యవసర సేవలు వెంటనే అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓ, ఎం పి ఓ లు, సంబధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్టియన్ మైనారిటీ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు

**-తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ పథకాలకు దరఖాస్తుల ఆహ్వానం.**

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది జూలై 03:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రిస్టియన్ మైనారిటీ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువత, మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా 2026--27 ఆర్థిక సంవత్సరానికి వివిధ స్వయం ఉపాధి పథకాల కింద ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి బి. రామ్మోహన్ శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ పథకాల కింద కుట్టు మిషన్, చిన్న వ్యాపారం, ఈ-బైక్, ఈ-స్కూటీ, మోటార్ బైక్ కోసం అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. పథకాలకు క్రిస్టియన్ మైనారిటీ వర్గానికి చెందిన వారు మాత్రమే అర్హులు అని తెలిపారు. వయోపరిమితి విషయానికి వస్తే కుట్టు మిషన్, చిన్న వ్యాపారం కోసం 21 నుండి 55 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలని, ఈ-బైక్, ఈ-స్కూటీ, మోటార్ బైక్ కోసం 21 నుండి 50 సంవత్సరాల మధ్య వయస్సు ఉండాలని తెలిపారు. అలాగే కుటుంబ వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతాల్లో రూ. 2 లక్షల లోపు, గ్రామీణ ప్రాంతాల్లో రూ. 1.50 లక్షల లోపు ఉండాలని స్పష్టం చేశారు. అర్హులైన అభ్యర్థులు జూలై 3, 2026 నుండి జూలై 18, 2026 సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుల నమోదు కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన అధికారిక వెబ్‌సైట్ అయిన "స్త్రశీఎఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.అఅ వెబ్సైట్ ను వినియోగించుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాల కోసం జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయం, సంక్షేమ భవనం, గది నంబర్--6, ములుగు ను సంప్రదించవచ్చని తెలిపారు. ఫోన్ నంబర్ 9989661146 ద్వారా కూడా సమాచారం పొందవచ్చున్నారు.

# ఉచిత యూపీఎస్సీ ,సివిల్ సర్వీసెస్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**-అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి :: బోర్ఘడే హేమంత్ సహదేవరావు**

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది జూలై 03:





యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సివిల్ సర్వీసెస్ ఉచిత శిక్షణను ఆసక్తి కలిగిన అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బోర్ఘడే హేమంత్ సహదేవరావు తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ బోర్ఘడే హేమంత్ సహదేవరావు తన ఛాంబర్ లో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సివిల్ సర్వీసెస్ ఉచిత శిక్షణ పోస్టర్ లను ఆవిష్కరించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సామాజిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్టడీ సర్కిల్, బంజారాహిల్స్, హైదరాబాద్ ద్వారా యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష--2027 కు సంబంధించిన సి సాట్ ఉచిత శిక్షణ కార్యక్రమం కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలకు చెందిన నిరుద్యోగ యువతలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, దివ్యాంగులకు చెందిన అభ్యర్థులు ఈ శిక్షణకు అర్హులని తెలిపారు. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ పూర్తి చేసి ఉండాలి. కుటుంబ వార్షిక ఆదాయం రూ.3 లక్షలకు మించకుండా ఉండాలని పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ఆన్‌లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తుల చివరి తేదీ 12 జూలై 2026 అని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 19 జూలై 2026న వరంగల్‌లోని సుబేదారి యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. ప్రవేశ పరీక్షలో మెరిట్ సాధించిన అభ్యర్థులను ఎంపిక చేసి, హైదరాబాద్‌లోని ఎస్సీ స్టడీ సర్కిల్, బంజారాహిల్స్‌లో ఉచిత వసతి, భోజన సౌకర్యంతో పాటు యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షకు నాణ్యమైన ఉచిత శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. కావున జిల్లాలోని అర్హులైన యువతీ యువకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలు, ఆన్‌లైన్ దరఖాస్తుల కోసం "ంర్‌బఎఎఅఠీఎశ్రీవ.ఎశీ.అఅ వెబ్సైట్ ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ డెవలప్మెంట్ అధికారి కొమురయ్య, ఏవో అల్లం రాజ్ కుమార్, ఎస్ ఓ లాల్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తితో ఆర్థిక ప్రగతి





**-ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లతో ఎస్ హెచ్ జీ మహిళల ఉపాధికి మార్గం**

**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**-తంగళ్ళపల్లిలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ప్రారంభించిన జిల్లా కలెక్టర్**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 03, తెలంగాణ పత్రిక

ఇందిరా మహిళా శక్తి యూనిట్లు మహిళా సంఘాల ఆర్థిక ప్రగతికి దోహదపడుతున్నాయని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కింద తంగళ్ళపల్లి మండల కేంద్రంలో స్వయం సహాయక సంఘాల (ఎస్ హెచ్ జీ) మహిళలు వెంకటసాయి కోల్డ్ ప్రెస్ ఆయిల్ ఉ ఫ్లోర్ మిల్ యూనిట్, కోవిదా మిల్క్ పాయింట్ ఏర్పాటు చేసుకోగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం ప్రారంభించారు. వాటి పని తీరు, ఉపాధి, ఆదాయం తదితర వివరాలను మహిళలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఇందిరా మహిళా శక్తి కింద రెండు యూనిట్లు ప్రారంభించామని తెలిపారు. ఒక యూనిట్లో కోల్డ్ ప్రెస్సింగ్ ఆయిల్, పిండి గిర్ని, ఇతర దాదాపు ఆరు యంత్రాలు ఏర్పాటు చేశారని తెలిపారు. దాదాపు రూ. 11 లక్షల 50 వేలతో యూనిట్ ప్రారంభించారని వివరించారు. దీనికి పీ ఎం ఎఫ్ ఎం ఈ కింద రూ . 3 లక్షల 50 వేల సబ్సిడీ అందుతుందని వెల్లడించారు. అలాగే మరో మహిళ డైరీ యూనిట్ ను ఏర్పాటు చేసుకున్నారని, దీనికి మహిళా సంఘాల నుంచి దాదాపు రూ.5 లక్షల రుణం ఇప్పించామని తెలిపారు. ఇక్కడ ఇతర డైరీ ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. జిల్లాలో ఇలాంటి మరిన్ని యూనిట్లు ఏర్పాటు చేసేందుకు మహిళలు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. యూనిట్లు ఏర్పాటు చేయడంతో ఉపాధితోపాటు మహిళా సాధికారతకు దోహదం చేస్తుందని వివరించారు. నిన్న బ్యాంకర్ల సమావేశంలో ఇదే విషయంపై చర్చించి.. మహిళా సంఘాలకు రుణాలు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. జిల్లాలోని గ్రామీణ మహిళా, పురుష అభ్యర్థులకు ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఆర్ సేథీ (= ాజుు×) ఆధ్వర్యంలో అందుబాటులో ఉందని వెల్లడించారు. శిక్షణను యువత సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థికంగా రాణించేందుకు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, లీడ్ డిస్ట్రిక్ మేనేజర్ మల్లికార్జున రావు, ఏఎంసీ వైస్ చైర్మెన్ నర్సింగం, ఇంచార్జి తహసీల్దార్ మురళి, ఇంచార్జి ఎంపీడీఓ రమేష్, ఎంపీఓ మీర్జా, సర్పంచ్ లక్ష్మీరాజం, తదితరులు పాల్గొన్నారు.

# జూలై 10న రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ కు పిలుపునిచ్చిన వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ

కామారెడ్డి , జూలై 3,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మీడియా సమావేశం నిర్వహించిన విద్యార్థి సంఘాలు సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 2026 జూలై 10న తెలంగాణ రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్‌లి ను జయప్రదం చేయాలని కోరుతూ వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. జూలై 10న జరుగు విద్యాసంస్థల బంద్‌లి ను విద్యార్థులు, ప్రభుత్వ, ప్రైవేటువిద్యాసంస్థలు, ప్రజాస్వామికవాదులు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆర్ అండ్ బి అతిథి గృహంలో వామపక్ష



విద్యార్థి సంఘ నాయకుల ముఖ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 27 వేల ప్రభుత్వ పాఠశాలల మూసివేతను విరమించుకోవాలి, ప్రభుత్వ విద్య వ్యవస్థను బలోపేతం చేయాలి. ప్రైవేట్ ,కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రిస్తూ సమగ్ర చట్టం రూపొందించాలి. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్, బెస్ట్ అవైలబుల్ స్కిం బకాయిలను తక్షణమే విడుదల చేయాలి. విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి. ప్రభుత్వ నియమ, నిబంధనలు పాటించని ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థ ల ను మూసివేయాలి. విద్య రంగానికి అధిక నిధులు కేటాయించాలి. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ వేసి ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను శాశ్వత ప్రతిపాదికన భర్తీ చేయాలి. ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలి.ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర కార్యదర్శి జి సురేష్ ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర కార్యదర్శి జబ్బర్ ఏఐఎస్ఎఫ్ కామారెడ్డి ఏరియా అధ్యక్ష కార్యదర్శులు శివ సంపత్ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు నితిన్ ఏ ఐ ఎస్ బి జిల్లా నాయకులు నిఖిల్ గౌడ్ నాయకులు రోహిత్ పిడిఎస్యు జిల్లా నాయకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ ముస్కాన్-12ను విజయవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

-జూలై 31 వరకు ప్రత్యేక కార్యక్రమాలు

-బాల కార్మికులపై కఠిన చర్యలకు ఆదేశం్న

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 03, తెలంగాణ పత్రిక

జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్-12 కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆమె సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తప్పిపోయిన, పారిపోయిన పిల్లలు, బాల కార్మికులుగా మారిన చిన్నారులను గుర్తించి రక్షించి వారి కుటుంబాలకు చేర్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ప్రతి ఏడాది జనవరి, జూలై నెలల్లో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది జూలై 1 నుంచి 31 వరకు జిల్లావ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. తప్పిపోయిన పిల్లలను గుర్తించేందుకు ప్రభుత్వం రూపొందించిన దర్పన్ యాప్ వినియోగించాలని, ప్రతి పోలీస్ స్టేషన్‌లో నమోదైన మిస్సింగ్ పిల్లల వివరాలను సేకరించి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఇటుక బట్టీలు, బేకరీలు, మెకానిక్ షాపులు, నిర్మాణ పనులు, వ్యవసాయ





క్షేత్రాలు తదితర ప్రాంతాల్లో బాల కార్మికులతో పని చేయించడం చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. బాల కార్మికులను పనిలో పెట్టుకున్న యజమానులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రక్షించిన పిల్లలను తల్లిదండ్రులకు అప్పగించే ముందు కౌన్సెలింగ్ నిర్వహించాలని సూచించారు. దేవాలయాలు, బస్ స్టేషన్లు, ఇతర బహిరంగ ప్రదేశాల్లో భిక్షాటన చేస్తున్న లేదా మత్తు పదార్థాలకు అలవాటు పడే ప్రమాదంలో ఉన్న పిల్లలను గుర్తించి రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో చేర్పించాలని తెలిపారు. చదువుపై ఆసక్తి లేని పిల్లలకు ఐటీఐ, ఏటీసీ, పాలిటెక్నిక్, న్యాక్ వంటి నైపుణ్య శిక్షణా సంస్థల ద్వారా ఉపాధి శిక్షణ కల్పించాలని సూచించారు.బస్ స్టేషన్లు, బస్సుల్లో అనాథ పిల్లలు లేదా ఆపదలో ఉన్న మహిళలు కనిపిస్తే వెంటనే 1098 లేదా 181 హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని ఆర్టీసీ అధికారులు, సిబ్బందికి సూచించాలని తెలిపారు.జిల్లా సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, పోలీస్ శాఖ, మున్సిపల్, దేవాదాయ శాఖలు, స్వయం సహాయక సంఘాలు సమన్వయంతో పనిచేసి పిల్లల భవిష్యత్తు కోసం సహకరించాలని కలెక్టర్ సూచించారు. అలాగే బాల కార్మిక చట్టం అమలులో భాగంగా లేబర్ అధికారులు అన్ని సంస్థలను తప్పనిసరిగా తనిఖీ చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, జిల్లా సంక్షేమ అధికారి పి. లక్ష్మీరాజం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ అంజయ్య, సభ్యుడు ఖాజా, ఐసీపీఎస్ మిషన్ వాత్సల్య సిబ్బంది కవిత, అంజయ్య

# రైతులు ఆయిల్ ఫామ్ పంటను పండిస్తే అర్థికంగా ఎదుగుతారు

-కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి ,జూలై 3,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం తాడ్వాయి మండలం దేమికలాన్ గ్రామంలోని రైతు కాటిపల్లి రామ్‌మోహన్ రెడ్డి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన 8 ఎకరాల్లో చేపట్టిన ఆయిల్ పామ్ మొక్కల నాటకాన్ని పరిశీలించి, రైతులతో మాట్లాడారు. జిల్లాలో 2022--23 సంవత్సరంలో ఆయిల్ పామ్ సాగు ప్రారంభమైందని, ప్రస్తుతం 885 మంది రైతులు 2,533 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి జిల్లాకు 1,300 ఎకరాల లక్ష్యం నిర్దేశించగా, ఇప్పటికే 1,000 ఎకరాలకు రైతులను గుర్తించినట్లు వెల్లడించారు. ఇప్పటివరకు జిల్లాలో 48 మంది రైతులకు చెందిన 180 ఎకరాల్లో కోత పూర్తై 76 మెట్రిక్ టన్నుల తాజా పండ్ల గుత్తులు ఉత్పత్తి కాగా, రైతులు మొత్తం రూ.18,07,508 ఆదాయం పొందినట్లు తెలిపారు. శుక్రవారం నిర్వహించిన ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్లో జిల్లా వ్యాప్తంగా 19 మంది రైతులు 53.83 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలను నాటుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు రాయితీలు అందిస్తోందన్నారు. ప్రతి ఎకరానికి సుమారు 50 మొక్కలు అవసరమవుతాయని, రైతులు ఒక్కో మొక్కకు కేవలం రూ.20 మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. అదనంగా నాలుగు సంవత్సరాల పాటు ప్రతి ఎకరానికి ఏటా రూ.4,200 చొప్పున సబ్సిడీ అందిస్తున్నట్లు చెప్పారు. డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థ ఏర్పాటుకు హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ సంస్థ రైతులకు ప్రతి ఎకరానికి రూ.5,000 ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకొని మరింత మంది రైతులు ఆయిల్ పామ్ సాగును చేపట్టి అధిక ఆదాయం పొందాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జ్యోతి, ఉద్యానవన శాఖ అధికారులు, హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ ప్రతినిధులు,



# దేవుని గుట్ట అంగన్వాడి సెంటర్ లో శ్రీమంతాలు

కోటగిరి తెలంగాణ పత్రిక జూలై 3.

కోటగిరి మండలంలోని దేవుని గుట్ట అంగన్వాడి సెంటర్ నందు కోటగిరి మండల సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షులు కోర్ర రవి నాయక్ అంగన్వాడి సెంటర్ నందు ఏర్పాటుచేసిన అన్న ప్రసన్న శ్రీమంతాలు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని చిన్నారులకు ఆయన చేతుల మీదుగా అన్న ప్రసన్న కార్యక్రమం చేశారు. గర్భిణీ స్త్రీలకు అంగన్వాడి టీచర్ సునీత కరోబారి చాందిబాయి కలిసి ఐదు రకాల పండ్లను ఒడిలో పెట్టి శ్రీమంతాలను నిర్వహించారు .ఈ సందర్భంగా సర్పంచ్ కోర్ర రవి నాయక్ మాట్లాడుతూ... అంగనవాడి సెంటర్ నందు చిన్నారుల నమోదు శాతం పెంచుతూ హాజరయ్యే విధంగా బాధ్యతలు తీసుకోవాలని అంగన్వాడి టీచర్ కు ఆదేశించారు. గర్భిణీ స్త్రీలు ఆకుకూరలను అధికంగా వాడాలన్నారు. సెంటర్ నందు ఇచ్చే బాల అమృతం పాలు గుడ్లు పౌష్టికమైన ఆహారాన్ని అధికంగా తీసుకోవాలన్నారు. గర్భిణీ స్త్రీలు వీటన్నిటిని భుజించడం వలన తల్లికి పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా జన్మనివ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమము పంచాయతీ కార్యదర్శి చంద్రకాంత్ పాఠశాల



ప్రధానోపాధ్యాయురాలు వినీల కారోబారి మెగావత్ చాందిభాయి ఆయమ్మ వడిత్య సాలిబాయి అంగన్వాడి చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పబ్లిక్ స్కూల్ స్థల పరిశీలన

-విద్యాశాఖ అధికారి కే లింగయ్య, జిల్లా విద్యాధికారి సుసింధర్ రావు



చండూరు తెలంగాణ పత్రిక జులై 3

చండూరు మున్సిపాలిటీలో శుక్రవారం సాయంత్రం స్థానిక చండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేయనున్న తెలంగాణపబ్లిక్ స్కూల్ గురించి స్థల పరిశీలనకు విద్యాశాఖ ఉన్నత అధికారి కే. లింగయ్య, జిల్లా విద్యాధికారి సుసింధర్ రావు, వారితోపాటు డి ఈ శైలజ టెక్నికల్ ఏఈ పాల్గొని స్థలాన్ని పరిశీలించడమైనది. ఇట్టి కార్యక్రమంలో స్థానిక ప్రధానోపాధ్యాయులు ఏ. కోటేశ్వర్ రెడ్డి, మండల విద్యాధికారి వి. సుధాకర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# పశువుల ఆరోగ్య పరిరక్షణే రైతులకు శ్రీరామరక్ష: సర్పంచ్ రజిత వెంకటేష్



ఇల్లంతకుంట జూలై 3 తెలంగాణ పత్రిక

-పశువుల ఆరోగ్య పరిరక్షణ, రైతుల పశు సంపదను కాపాడుకోవడమే ముఖ్యమని అనంతారం గ్రామ సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేష్ అన్నారు. ఇల్లంతకుంట మండలం అనంతారం గ్రామంలో రైతుల పశుసంపదను రక్షించే లక్ష్యంతో సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేష్ ఆధ్వర్యంలో లంపీ స్కిన్ వైరస్ నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ఆవులు, లేగదూడలకు ఉచితంగా లంపీ వైరస్ నిరోధక టీకాలు వేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ రజిత వెంకటేష్ మాట్లాడుతూ.. పశువుల ఆరోగ్య పరిరక్షణ రైతుల ఆర్థికాభివృద్ధికి ఎంతో ముఖ్యమని, ప్రతి రైతు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ డాక్టర్ పూర్ణచంద్రిక, పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు చిట్టి వెంకట రాజిరెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న సానిటేషన్, సెక్యూరిటీ కార్మికులకు రూ.26 వేల కనీస వేతనం అమలు చేయాలి

-సీఐటీయూ డిమాండ్



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 03, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రి, నర్సింగ్ కళాశాలలో పనిచేస్తున్న సానిటేషన్, సెక్యూరిటీ కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ప్రగతి భవన్ వద్ద నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో పాల్గొనేందుకు ఈరోజు బయలుదేరారు.ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎంతో బాధ్యతాయుతంగా సేవలందిస్తున్న తమకు ప్రభుత్వం వెంటనే నెలకు రూ.26,000 కనీస వేతనం అమలు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా గుర్తింపు కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం తమ సమస్యలను వెంటనే పరిష్కరించి, వేతనాలు పెంచాలని కోరారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు ఐక్యంగా ఉద్యమాన్ని ఉధృతం చేసి, నిరవధిక సమ్మెకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్, దేవరాజ్, వెంకటేష్, నాగరాజు, గణేష్, పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

## కొదురుపాక మంచినీటి బావి అభివృద్ధికి రూ.5 లక్షలు మంజూరు

-ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యంకు గ్రామ ప్రజల కృతజ్ఞతలు



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 03, తెలంగాణ పత్రిక




రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం కొదురుపాక గ్రామంలోని మంచినీటి బావికి గాజులు (రక్షణ గోడ) నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని నిన్న వినతిపత్రం అందజేయగా, వెంటనే స్పందించి రూ.5 లక్షల నిధులు మంజూరు చేసిన చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే కొదురుపాక గ్రామ ప్రజల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. గ్రామ ప్రజల తాగునీటి అవసరాలను గుర్తించి, తక్షణమే సానుకూల నిర్ణయం తీసుకుని నిధులు మంజూరు చేయడం అభినందనీయమని గ్రామస్థులు పేర్కొన్నారు.ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ చొరవ చూపుతూ, గ్రామాభివృద్ధికి అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం గారి సేవలు ఇలాగే కొనసాగాలని గ్రామ ప్రజలు ఆకాంక్షించారు.

## ఇందిరమ్మ గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న కామారెడ్డి డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్



కామారెడ్డి , జూలై 3,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ శుక్రవారం నిజాంసాగర్ ఉమ్మడి మండలంలోని గాలిపూర్ గ్రామంలో నూతన ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన ఇందిరమ్మ గృహానికి రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశాన్ని ప్రారంభించారు. అనంతరం గృహ యజమానులను శాలువాతో ఘనంగా సత్కరించి, వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన గృహంలో ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, ఐశ్వర్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. అనంతరం అచ్చంపేట్ గ్రామంలోసాయిబాబా నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొని, కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ నూతన గృహం శాంతి, సిరిసంపదలు, ఆనందాలకు నిలయంగా ఉండాలని ఆకాంక్షిస్తూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అంద చేసిన కాంగ్రెస్ నాయకులు



కామారెడ్డి, జూలై 3,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా బిబిపెట్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సీఎం రిలీఫ్ ఫండ్ ఇంటికి వెళ్లి ఇవ్వడం జరుగుతుంది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఆదేశానుసారం లబ్ధిదారుల ఇంటికి వెళ్లి సిఎంఆర్ఎఫ్చెక్కును ఇవ్వడం జరిగింది బిబిపేట గ్రామంలో నిజ్జని రాధ ఆటో రవి కి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాత రాజు ఉపసర్పంచ్ చందుపట్ల ప్రశాంత్ కుమార్ మాజీ మండల అధ్యక్షులు సుతారి రమేష్ జిల్లా నాయకులు సలీం భూమా గౌడ్ , మండల యూత్ అధ్యక్షులు మహేష్ అరుణ్ స్వామి సత్తయ్య సత్యం పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లాలో టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి విస్తృత పర్యటన

-విద్యుత్ సరఫరా మెరుగుదలకు ప్రత్యేక చర్యలు
-అభివృద్ధి పనుల ప్రారంభం, అధికారులతో సమీక్ష





సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 03, తెలంగాణ పత్రిక

తెలంగాణ ఉత్తర ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎన్‌పీడీసీఎల్) చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. జిల్లాలో విద్యుత్ రంగానికి సంబంధించిన పలు అభివృద్ధి పనులను పరిశీలించి, కొత్త సౌకర్యాలను ప్రారంభించడంతో పాటు క్షేత్రస్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ, సిరిసిల్ల సర్కిల్ పరిధిలో 2026 ఏప్రిల్ 1 నుంచి చేపట్టిన విద్యుత్ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. జిల్లాలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని 13 కొత్త సబ్‌స్టేషన్లకు అనుమతులు మంజూరు చేయగా, వాటిలో రెండు సబ్‌స్టేషన్ల నిర్మాణ పనులు ప్రస్తుతం పురోగతిలో ఉన్నాయని తెలిపారు. వీటి ద్వారా విద్యుత్ లోడ్ పంపిణీ సులభతరమై, సరఫరా నాణ్యత మరింత మెరుగుపడుతుందన్నారు.విద్యుత్ అంతరాయాలను తగ్గించేందుకు, ఫీడర్ల సామర్థ్యాన్ని పెంచేందుకు జిల్లాకు 19 బంచ్ బ్రేకర్లు మంజూరు చేయగా, వాటిలో 15 ఇప్పటికే పూర్తి చేసి సేవల్లోకి తీసుకొచ్చామని తెలిపారు. మిగిలిన పనులను కూడా త్వరగా పూర్తి చేసి వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు.వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇస్తూ రైతులకు యూనిఫాం సర్వీస్ లైన్ ఛార్జీలతో కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు అందిస్తున్నామని, దీనివల్ల పారదర్శకమైన విధానంలో కనెక్షన్లు మంజూరవుతున్నాయని వివరించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విద్యుత్ లైన్ల భద్రత, స్థిరత్వం కోసం పెద్ద ఎత్తున మధ్యస్థంభాలు (మిడిల్ పోల్స్) ఏర్పాటు చేయడంతో పాటు, దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలను మార్చినట్లు తెలిపారు. అలాగే లోడ్ అధికంగా ఉన్న ప్రాంతాల్లో ఇంప్రూవ్‌మెంట్ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు (డీటీఆర్‌లు) ఏర్పాటు చేయడంతో వోల్టేజ్ సమస్యలు తగ్గి, విద్యుత్ సరఫరా మెరుగుపడుతుందని చెప్పారు. జిల్లాలో విద్యుత్ పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసేందుకు 33 కేవీ ఇంటర్‌లింక్ లైన్ల పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ఇవి పూర్తయితే ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా మార్గాలు అందుబాటులోకి వచ్చి, లోపాలు తలెత్తిన సందర్భాల్లో కూడా నిరంతర విద్యుత్ సరఫరా కొనసాగుతుందని తెలిపారు.విద్యుత్ సరఫరా, ఫిర్యాదులు, అత్యవసర సేవలు, సాంకేతిక లోపాల సమాచారానికి 1912 కాల్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని వినియోగదారులను కోరారు. సమస్యలు అందిన వెంటనే వేగంగా పరిష్కరించేందుకు టీజీఎన్‌పీడీసీఎల్ చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. వట్టెంల సబ్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన అదనపు 5 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ను సీఎండీ ప్రారంభించారు. దీని ద్వారా తక్కువ వోల్టేజ్ సమస్యలు తగ్గి, వినియోగదారులకు మరింత నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుతుందని తెలిపారు.సబ్‌స్టేషన్ సిబ్బందితో సమావేశమైన ఆయన, ప్రతి ఉద్యోగి విధి నిర్వహణలో 'వన్ మినిట్ సేఫ్టీ' సూత్రాన్ని తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రతి పని ప్రారంభానికి ముందు ప్రమాదాలను అంచనా వేసి, అవసరమైన భద్రతా చర్యలు తీసుకోవడం ద్వారా ప్రమాదాలను పూర్తిగా నివారించవచ్చని చెప్పారు. క్షేత్రస్థాయి సిబ్బంది భద్రతా ప్రమాణాలకు అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు.అనంతరం మర్రిపల్లి సబ్‌స్టేషన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన బంచ్ బ్రేకర్ను ప్రారంభించారు. వేములవాడ డివిజన్ కార్యాలయాన్ని సందర్శించి, కార్యాలయ వసతులను పరిశీలించారు.ఈ సందర్భంగా డివిజన్ కార్యాలయంలో సర్కిల్ పరిధిలోని అసిస్టెంట్ ఇంజనీర్లు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్లు, డివిజనల్ ఇంజనీర్లు, అకౌంట్స్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వినియోగదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, విద్యుత్ నష్టాలను తగ్గించాలని, భవిష్యత్ డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ సరఫరా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో వినియోగదారులకు నాణ్యమైన, నిరంతర, భద్రతాయుత విద్యుత్ సరఫరా అందించడమే టీజీఎన్‌పీడీసీఎల్ ప్రధాన లక్ష్యమని, అందుకు అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేస్తామని సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ పర్యటనలో సిరిసిల్ల సూపరింటెండింగ్ ఇంజనీర్ టి. వేణుమాధవ్, డివిజనల్ ఇంజనీర్లు వెంకట రమణ, ఎన్. అంజయ్య, చంద్రమౌళి, ఏఈలు, ఏడీఈలు తదితరులు పాల్గొన్నారు.

# జీవో-17 రద్దు చేయాలి

-ప్రశ్నించినందుకే ఆర్‌ఎస్పీని టార్గెట్ చేస్తున్నారు
-బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష
-పెద్దపల్లిలో బీఆర్ఎస్ నిరసన.నేతల అరెస్ట్





పెద్దపల్లి,ప్రతినిధి జూలై 3 ( తెలంగాణ పత్రిక )

రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్-17 చిన్న తరహా కాంట్రాక్టర్ల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతోందని, వెంటనే దానిని రద్దు చేయాలని పెద్దపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష డిమాండ్ చేశారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ శుక్రవారం బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, అనంతరం అక్కడే ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ.. తెలంగాణలోని గురుకుల విద్యా సంస్థల్లో చదువుతున్న లక్షలాది మంది విద్యార్థుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అత్యంత దయనీయమని,ఇది ముమ్మాటికి ప్రభుత్వ వైఫల్యమేనని బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష ధ్వజమెత్తారు.పాఠశాలలు ప్రారంభమై 20 రోజులు గడిచినా,నేటికీ విద్యార్థులకు కనీసం దుస్తులు,నోట్ బుక్కులు అందకపోవడం దురదృష్టకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్న మాజీ ఐపీఎస్ అధికారి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకున్నారని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా-ఈ, పోక్సో వంటి అంశాల్లో ప్రభుత్వం విమర్శలు ఎదుర్కొంటున్న తరుణంలో ప్రజల దృష్టి మళ్లించేందుకే ఆయన భద్రతను కుదించారని విమర్శించారు. అంతేకాకుండా, ఆయన సతీమణి లక్ష్మీ భాయిని ప్రాధాన్యత లేని పోస్టుకు బదిలీ చేయడం కూడా రాజకీయ కక్షసాధింపులో భాగమేనని పేర్కొన్నారు. జీవో-17పై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన ఆమె, గత 15 ఏళ్లుగా గురుకుల పాఠశాలలకు నిత్యావసర వస్తువులు సరఫరా చేస్తూ నెలకు రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు ఆదాయంతో జీవనం సాగిస్తున్న వేలాది మంది చిన్న కాంట్రాక్టర్లను ప్రభుత్వం ఒక్కసారిగా రోడ్డున పడేసే పరిస్థితి తీసుకొచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న కాంట్రాక్టర్లు టెండర్లలో పాల్గొకుండా కార్పొరేట్ సంస్థలకు మాత్రమే లబ్ధి చేకూరేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. జీవో-17 అమలుతో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 10 వేల మంది చిన్న తరహా కాంట్రాక్టర్లు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని దాసరి ఉష ఆందోళన వ్యక్తం చేశారు. చిన్న కాంట్రాక్టర్ల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని జీవో-17ను తక్షణమే రద్దు చేయాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం కక్షసాధింపు రాజకీయాలకు, రేవంత్ రెడ్డి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పెద్దపల్లిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పెద్దఎత్తున నిరసన చేపట్టారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జోక్యం చేసుకుని దాసరి ఉషతో పాటు పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో బీరం రవి, బండ నిఖిల్, అజీమ్, కన్నం శ్రావణ్, శంకర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి శుక్రవారం 'డ్రై డే' విధానం తప్పనిసరిగా పాటించాలి

-దోమల నివారణతోనే సీజనల్ వ్యాధులకు అడ్డుకట్ట
-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. జి. ఎంజేలా అల్ఫ్రేడ్స్



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 03, తెలంగాణ పత్రిక

వైద్య ఆరోగ్యశాఖ క్షేత్రస్థాయి సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామపంచాయతీ, మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో ప్రతి శుక్రవారం 'డ్రై డే' కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సూచించారు.శుక్రవారం సిరిసిల్ల పట్టణంలోని పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలోని శాంతినగర్ ప్రాంతాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాలను తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు.మున్సిపల్ సిబ్బందితో కలిసి మురుగు గుంతలను పూడ్చివేయడం, నీరు నిల్వ ఉండే కుంటల్లో ఆయిల్ బాల్స్ లేదా కిరోసిన్ ఆయిల్ వేయడం, కొబ్బరి బొండాలు, పాడైన టైర్లు, ఇతర వ్యర్థ వస్తువుల్లో నీరు నిల్వ ఉండకుండా తొలగించడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు.దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించేందుకు ప్రజలు పొడవాటి చేతుల చొక్కాలు, పూర్తి ప్యాంట్లు ధరించాలని, జ్వరంతో బాధపడుతున్న వారికి వెంటనే రక్త పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, సీజన్ మొత్తం వైద్య సిబ్బంది అప్రమత్తంగా అందుబాటులో ఉండాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నెల రోజుల పసిపాపను అపహరించిన అంతర్రాష్ట్ర ముఠా గుట్టురట్టు

-మూడు రోజులపాటు ఉత్కంఠభరిత దర్యాప్తు.. ఐదుగురు నిందితుల అరెస్టు
-చిన్నారిని సురక్షితంగా తల్లికి అప్పగించిన చందానగర్ పోలీసులు

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జూలై 03,(తెలంగాణ పత్రిక)

తల్లి ఒడిలో నుంచి నెల రోజుల పసిపాపను అపహరించి విక్రయించేందుకు ప్రయత్నించిన అంతర్రాష్ట్ర శిశు అపహరణ ముఠా గుట్టును చందానగర్ పోలీసులు ఛేదించారు. మూడు రోజులపాటు రాత్రింబవళ్లు శ్రమించి, వందలాది సీసీటీవీ దృశ్యాలను పరిశీలించి ఐదుగురు నిందితులను అరెస్టు చేసి, అపహరణకు గురైన పసిపాపను సురక్షితంగా రక్షించారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపగా, పోలీసుల వేగవంతమైన దర్యాప్తుపై ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం. కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ జిల్లా బల్కి గ్రామానికి చెందిన మలన్ గౌరవ్ శాంతాబాయి సర్కస్ బృందంలో కార్మికురాలిగా పనిచేస్తోంది. ఈ బృందం శేరిలింగంపల్లి పరిధిలో ఉండగా, జూన్ 30వ తేదీ తెల్లవారుజామున లింగంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలోని ఫుట్‌పాత్‌పై ఇతర సభ్యులతో కలిసి నిద్రిస్తోంది. ఆమె ఒడిలో నెల రోజుల పసిపాప నిద్రిస్తుండగా, గుర్తుతెలియని దుండగులు ఆటోలో వచ్చి బలవంతంగా శిశువును ఎత్తుకెళ్లారు. పాప ఏడుపు విని తల్లి మేల్కొని వారిని అడ్డుకునే ప్రయత్నం చేసినప్పటికీ, నిందితులు వేగంగా అక్కడి నుంచి పరారయ్యారు. తల్లి ఫిర్యాదు మేరకు చందానగర్






పోలీసులు వెంటనే అపహరణ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. శిశువు ప్రాణాలకు ముప్పు ఉన్న నేపథ్యంలో కేసును అత్యంత ప్రాధాన్యంగా తీసుకున్న పోలీసులు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. శేరిలింగంపల్లి విభాగ సహాయ పోలీసు కమిషనర్ సి.హెచ్.వై. శ్రీనివాస్ ఆధ్వర్యంలో మూడు ప్రత్యేక దర్యాప్తు బృందాలు ఏర్పాటు చేశారు. చందానగర్ పోలీసు అధికారి ఎస్. విజయ్, అమీన్‌పూర్ దర్యాప్తు అధికారి సత్యనారాయణ, చందానగర్ దర్యాప్తు అధికారి ఎన్. భాస్కర్ నాయకత్వంలో బృందాలు నిరంతరంగా గాలింపు చేపట్టాయి. సైబరాబాద్, మల్కాజిగిరి, హైదరాబాద్ నగర పరిధిలోని అనేక ప్రాంతాల సీసీటీవీ దృశ్యాలను క్షుణ్ణంగా పరిశీలించి, సాంకేతిక ఆధారాలను సేకరించి నిందితుల కదలికలను గుర్తించారు. దర్యాప్తులో ఈ శిశు అపహరణ వెనుక అంతర్రాష్ట్ర ముఠా పనిచేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. పసిపాపను అక్రమంగా విక్రయించేందుకు కుట్ర పన్నిన ఐదుగురు సభ్యులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి అపహరణకు గురైన చిన్నారిని సురక్షితంగా రక్షించారు. ఈ కేసులో ప్రధాన నిందితులుగా మొహమ్మద్ జుబేర్, మొహమ్మద్ ఇర్ఫాన్‌లను అరెస్టు చేశారు. వీరికి సహకరించిన మధ్యవర్తులు సాడెక్వా మక్బూద్ అలియాస్ నాజియా, నిమ్మి జహాన్ అలీ అలియాస్ సీమా అలీ, కొనుగోలుదారుగా వ్యవహరించిన రహనుమా అలీలను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ముగ్గురు పశ్చిమ బెంగాల్‌కు చెందినవారని, శిశువుల అక్రమ రవాణా కోణంలోనూ దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సమాచారం. నిందితులపై భారతీయ న్యాయ సంహితలోని సంబంధిత అపహరణ నిబంధనలతో పాటు బాలల సంరక్షణ చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ముఠాకు ఇతర రాష్ట్రాల్లో కూడా సంబంధాలు ఉన్నాయా, ఇలాంటి నేరాల్లో గతంలో పాల్గొన్నారా అనే అంశాలపై పోలీసులు లోతుగా విచారణ కొనసాగిస్తున్నారు. కేవలం మూడు రోజుల్లోనే అంతర్రాష్ట్ర ముఠాను పట్టుకుని నెల రోజుల పసికందును సురక్షితంగా రక్షించిన చందానగర్ పోలీసుల పనితీరును స్థానికులు అభినందిస్తున్నారు. శిశువును తల్లి ఒడికి చేర్చడంతో ఆమె ఆనందానికి అవధులు లేకుండా పోయాయి..

# విదేశీ ఉద్యోగాల కోసం జూలై 20 వరకు దరఖాస్తులు ఆహ్వానం

-జర్మనీ, ఒమాన్, ఖతార్, ఇజ్రాయెల్, దుబాయ్ సహా పలు దేశాల్లో ఉద్యోగ అవకాశాలు
-18 నుండి 40 సంవత్సరాల మధ్య వయస్సు గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి
-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ప్రతినిధి జూలై 03 ( తెలంగాణ పత్రిక )

తెలంగాణ ఓవర్సీస్ మానవపవర్ కంపెనీ ద్వారా విదేశాల్లో ఉపాధి అవకాశాల కోసం అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ దేశాల్లో అందుబాటులో ఉన్న ఉద్యోగాలకు అర్హులైన అభ్యర్థులు 2026 జూలై 20వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. జర్మనీ లో ట్రాన్స్‌మిషన్ లైన్ టెక్నీషియన్/ఎలక్ట్రీషియన్, రిజిస్టర్డ్ నర్సులు, నాన్-హెల్త్ అస్బిల్డంగ్, ఫిజియోథెరపిస్టులు, కమర్షియల్ వెహికల్ టెక్నీషియన్.ఒమాన్ లో ఎంబ్రాయిడరీ టైలర్, అగ్రికల్చర్ ఽ లాండ్రీ వర్కర్లు, ఇండస్ట్రియల్



నర్సులు. ఖతార్ లో హోమ్ కేర్ నర్సులు, సివిల్ ఇంజినీర్లు, సివిల్ సూపర్వైజర్లు, కాస్టింగ్ ఆఫీసర్లు. ఇజ్రాయెల్: హోమ్ బేస్డ్ కేర్ గివర్స్, దుబాయ్ లో బైక్, టాక్సీ డ్రైవర్లు, స్టీల్ ఫిక్సర్, ఆర్‌సీసీ వర్కర్, టైల్ మేసన్, షట్టరింగ్ కార్పెంటర్, సివిల్ ఫోర్‌మన్, సివిల్ సైట్ ఇంజినీర్, హెల్పర్.జపాన్ లో హోమ్ కేర్ నర్సులు, కెనడా లో హోమ్ కేర్ నర్సులు,సౌదీ అరేబియా లో టెక్నీషియన్లు,రష్యా లో టెక్స్‌టైల్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ఏసీ టెక్నీషియన్, ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, వెల్డర్. గ్రీస్ లో హౌస్ కీపింగ్, వెయిటర్లు, రిసెప్షనిస్టులు, పెయింటర్లు, టైల్ మేసన్లు.మారిషస్ లో హౌస్ కీపింగ్, క్యాషియర్, షెల్ఫ్ వర్కర్లు ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని,ఈ ఉద్యోగాలకు 18 నుండి 40 సంవత్సరాల మధ్య వయస్సు గల అభ్యర్థులు అర్హులని తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు 2026 జూలై 20వ తేదీలోపు సమీకృత కలెక్టరేట్ లోని జిల్లా ఉపాధి కార్యాలయం, రూమ్ 233, పెద్దపల్లిలో సంప్రదించాలని, మరిన్ని వివరాలకు ఝఝ.శీఎఙశీవ్.వశ్రీఖఅస్త్రుఖఙ.స్త్రశీజ.ఙఅ వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చని, ఇతర వివరాలకు 7382452944 నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు. విదేశాల్లో ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని యువత తమ భవిష్యత్తును మెరుగుపరచుకోవాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న గాంధీ పార్క్ పాఠశాల భవనాన్ని తక్షణమే పూర్తి చేయాలని

-ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు కుర్ర సైదా నాయక్

మిర్యాలగూడ ప్రతినిధి//జులై 3:(తెలంగాణ పత్రిక):-

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ పార్క్ పాఠశాలను సర్వే నిర్వహించడం జరిగింది. అనంతరం అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న మన ఊరి మనబడి ప్రణాళికలు భాగంగా నూతన భవనం నిర్మించాలని అమలైన గాంధీ పార్క్ పాఠశాలను త్వరగా పూర్తి చేయాలని నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భారత విద్యార్థి ఫెడరేషన్ మిర్యాలగూడ డివిజన్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు జగన్ సైదా నాయక్ మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో ఆర్డీవో కార్యాలయానికి ఆమడంత దూరంలో ఉన్న




పేద విద్యార్థులు చదువుకుంటున్న గాంధీ పార్క్ స్కూల్ ప్రభుత్వానికి ప్రభుత్వ అధికారులకు కనబడడం లేద రెండేళ్లు కాల వ్యవధిలో కాంగ్రెస్ ప్రభుత్వం పాఠశాల అభివృద్ధికి తట్టెడు మట్టి పని కూడా చేయలేదన్నారు గత టిఆర్ఎస్ ప్రభుత్వం గాంధీ పార్క్ పాఠశాల నూతన భవన నిర్మాణానికై ఒక కోటి 86 లక్షల రూపాయలు నిధులను కేటాయించడం జరిగిందన్నారు. కానీ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల పేద విద్యార్థులు చదువుకుంటున్న పాఠశాల ఇప్పటివరకు పూర్తి చేయకపోవడం పేద విద్యార్థులకు విద్యను దూరం చేయడానికి నిదర్శనం అంటున్నారు. కావున తక్షణమే ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు ఈ భవనాన్ని త్వరగా పూర్తిచేయాలని కోరారు. లేని పక్షంలో విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను ఏకం చేసి భవనాన్ని నిర్మించేంతవరకు ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బన్నీ, శివ, కిరణ్, తరుణ్, లోహి, ఝాన్సీ, ప్రసన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేజీబీవీల్లో ఇంటర్ ప్రథమ సంవత్సర ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ప్రతినిధి జూలై- 03 ( తెలంగాణ పత్రిక )


పెద్దపల్లి జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో మిగిలి ఉన్న ఖాళీ సీట్లలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ప్రకటనలో తెలిపారు.పదో తరగతి ఉత్తీర్ణులైన అర్హత గల బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, జిల్లాలో ఖాళీగా ఉన్న సీట్ల వివరాలు.. ధర్మారం ఎంపిహెచ్ డబ్ల్యు కోర్సులో 25 సీట్లు, జూలపల్లి బిపిసిలో 12 సీట్లు, ముత్తారం (మంథని) సీఈసీలో 10 సీట్లు, ఓదెల ఎంపీసీలో 14 సీట్లు, బిపీసీలో 14 సీట్లు, పాలకుర్తిలో ఎమ్మెల్ టి 5 సీట్లు, బిపిసి 10 సీట్లు, రామగిరి కంప్యూటర్ సైన్స్ లో 15 సీట్లు, శ్రీరాంపూర్ సీఈసీలో 2 సీట్లు , ఎంపిహెచ్ డబ్ల్యు 2 సీట్లు, సుల్తానాబాద్ సీఈసీలో 6 సీట్లు అందుబాటులో న్నాయని, కేజీబీవీల్లో విద్యార్థినులకు ఉచిత వసతి, భోజనం,పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, నాణ్యమైన విద్య వంటి సదుపాయాల ఉంటాయని, పరిమిత సంఖ్యలో మాత్రమే సీట్లు ఉన్నందున, అర్హులైన విద్యార్థినులు వెంటనే సంబంధిత ప్రధానోపాధ్యాయులను సంప్రదించి ప్రవేశం పొందాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



# క్రైస్తవ మైనారిటీలకు స్వయం ఉపాధి రుణాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

-జూలై 3 నుంచి 18 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 03, తెలంగాణ పత్రిక



తెలంగాణ క్రైస్తవ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ 2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన స్వయం ఉపాధి ఆర్థిక సహాయ పథకాల కింద అర్హులైన క్రైస్తవ మైనారిటీల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఈ మేరకు కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం జిల్లాలోని అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని అధికారులు తెలిపారు.ఈ పథకాల కింద కుట్టు మిషన్లు, చిన్న వ్యాపార యూనిట్లు, ఈ-బైక్, ఈ-స్కూటర్, మోటార్‌బైక్‌ల కోసం ఆర్థిక సహాయం అందించనున్నారు. కుట్టు మిషన్లు, చిన్న వ్యాపార యూనిట్లకు దరఖాస్తు చేసుకునే వారి వయస్సు 21 నుంచి 55 సంవత్సరాల మధ్య ఉండాలి. ఈ-బైక్, ఈ-స్కూటర్, మోటార్‌బైక్ పథకాల కోసం 21 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు ఉండాలి.పట్టణ ప్రాంతాల దరఖాస్తుదారుల వార్షిక కుటుంబ ఆదాయం రూ.2 లక్షల లోపు, గ్రామీణ ప్రాంతాల వారి ఆదాయం రూ.1.50 లక్షల లోపు ఉండాలి.రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన అర్హులైన, ఆసక్తి గల క్రైస్తవ మైనారిటీ అభ్యర్థులు »»tsobmms.cgg.gov.inµµ (https://reference-url-citation.invalid/3) ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తుల స్వీకరణ జూలై 3, 2026 నుంచి ప్రారంభమై, జూలై 18, 2026 సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుంది.మరిన్ని వివరాలకు »»tgcmfc.inµµ (https://reference-url-citation.invalid/4)ను సందర్శించవచ్చు లేదా 040-23391067 హెల్ప్‌లైన్ నంబర్‌ను సంప్రదించాలని అధికారులు సూచించారు.

# విద్యార్థినులకు ఆరోగ్యశీపై అవగాహన అవసరం : డాక్టర్ వేణు



తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జులై 3.

పినపాక మండలం, ఎల్చిరెడ్డిపల్లి కేజీబీవీ హాస్టల్‌లో శుక్రవారం జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు సీజనల్ వ్యాధుల నివారణ, వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు సరిగ్గా కడుక్కోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై జానంపేట ప్రభుత్వ వైద్యాధికారి వేణు ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. సరైన హ్యాండ్‌వాష్ విధానాన్ని ప్రదర్శన ద్వారా వివరించారు.అనంతరం హాస్టల్‌లోని వంటగది, భోజనశాల, స్టోర్‌రూమ్, మరుగుదొడ్లు, వసతి గదులను పరిశీలించి పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన సూచనలు అందించారు.ఈ కార్యక్రమశీలో జానంపేట పీహెచ్‌సీ మెడికల్ సిబ్బంది, పాల్గొన్నారు.

# చలో మాల ఇందిరా పార్క్ ధర్నాను విజయవంతం చేయాలి

-మాలల రాజ్యాంగబద్ధ హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వం



మిర్యాలగూడ ప్రతినిధి//జులై 3:(తెలంగాణ పత్రిక):-

జులై 5న జరిగే చలో మాల ఇందిరాపార్క్ ధర్నాకు భారీగా తరలిరావాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి పిలుపునిచ్చారు. మిర్యాలగూడలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2026 జూలై 5వ తేదీ ఉదయం 10గంటలకు హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే మాల చలో ఇందిరాపార్క్ మహా ధర్నాకు రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి మాల సోదరీ సోదరీమణులు భారీ ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు మాలలకు అమలవుతున్న రోస్టర్ పాయింట్ విధానంలో ఒక్క ఉద్యోగం కూడా సక్రమంగా దొరకడం లేదని ఎస్సీ వర్గీకరణ వల్ల మాలలకు తీవ్రంగా నష్టపోయారని ఆయన పేర్కొన్నారు. జనాభా తమాషా ప్రకారం మాలలకు రావలసిన ఉద్యోగాలు అవకాశాలు దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## మైనంపల్లి సోషల్ సర్వీస్ ద్వారా నిరుపేద కుటుంబానికి పుస్తే మట్టెలు పంపిణీ

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) జూలై 3

మైనంపల్లి సోషల్ సర్వీస్ ద్వారా చిన్న శంకరంపేట మండలం కొరివి పల్లిలో నిరుపేద కుటుంబానికి పుస్తె మట్టెలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పుల్లారావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ముత్తిగళ్ళ రామచంద్రం, యువ నాయకులు ఉదయ్ కుమార్, వార్డ్ మెంబర్లు సుధాకర్ సిద్ధిరాములు యాదగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు రాములు శ్రీను నవీన్ ఎల్లం నరేష్ ఉషయ్య బైపాల్ బాబు సోమేశ్ బీరయ్య పురుషోత్తం భూమయ్య సురేష్ మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గ్రామాల్లో సర్వక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్




కామారెడ్డి ,జూలై 3,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లామహమ్మద్ నగర్ మండలంలోని గాలిపూర్ గ్రామంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ఓటరు కార్యక్రమాన్ని కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ బిఎల్ఎ ,బి ఎల్ ఓలు నిర్వహిస్తున్న సర్ పంపిణీ విధానాన్ని పరిశీలించి, ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ ప్రజలకు ఎన్యూమరేషన్ ఫారాల ప్రాధాన్యతను వివరించి, ప్రతి అర్హులైన ఓటరు తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకుని ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములు కావాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో ఓటరు నమోదు, వివరాల సవరణ అత్యంత కీలకమని పేర్కొన్నారు. అలాగే గ్రామ గ్రామంలో కీలకమని ప్రక్రియ ఎలా అమలవుతోందో, ఇంటింటికి వెళ్లి బి ఎల్ ఎ, బి ఎల్ ఓ లులు విధులు ఎలా నిర్వహిస్తున్నారో స్వయంగా పరిశీలించిన ఏలే మల్లికార్జున్ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారదర్శకంగా, సమర్థవంతంగా కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఇంటింటికి వెళ్లి ప్రజలకు సేవలందిస్తున్న బిఎల్ఎలు, బి ఎల్ ఓల సేవలను ఆయన అభినందిస్తూ, ప్రజలందరూ అధికారులకు పూర్తిస్థాయిలో సహకరించి అవసరమైన వివరాలను సకాలంలో అందించి ఓటరు జాబితా సవరణ ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బిఎల్ఎలు, బి ఎల్ ఓలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

-జూలై 1 నుంచి ఆగస్టు 31 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 03, తెలంగాణ పత్రిక



2026--27 విద్యా సంవత్సరానికి తెలంగాణ ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న “అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం” కింద అర్హులైన ఎస్సీ విద్యార్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారులు తెలిపారు.ఈ పథకం ద్వారా విదేశీ విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్య (పోస్ట్ గ్రాడ్యుయేషన్) అభ్యసించే ఎస్సీ విద్యార్థులకు రూ.20 లక్షల వరకు ఆర్థిక సహాయం అందజేయనున్నారు. అదనంగా వీసా ఛార్జీలు, విమాన టికెట్ ఖర్చు కూడా ప్రభుత్వం భరిస్తుంది. అమెరికా, యునైటెడ్ కింగ్‌డమ్, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, జర్మనీ, జపాన్, దక్షిణ కొరియా, న్యూజిలాండ్ తదితర దేశాల్లోని గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయాల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సులు అభ్యసించాలనుకునే ఎస్సీ విద్యార్థులు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చు.దరఖాస్తుల స్వీకరణ: 2026 జూలై 1 నుంచి ఆగస్టు 31 వరకు కొనసాగుతుంది. అభ్యర్థులు ఈ-పాస్ (వూూూూ) పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

**అర్హతలు**

- రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన షెడ్యూల్డ్ కులాల విద్యార్థి అయి ఉండాలి.
- కుటుంబ వార్షిక ఆదాయం రూ.5 లక్షలలోపు ఉండాలి.
- గ్రాడ్యుయేషన్‌లో కనీసం 60 శాతం మార్కులు సాధించి ఉండాలి.
- TOEFL/IELTS/GRE/GMAT వంటి పరీక్షల్లో అర్హత సాధించి ఉండాలి.
- చెల్లుబాటు అయ్యే పాస్‌పోర్టు కలిగి ఉండాలి.
- విదేశీ విశ్వవిద్యాలయంలో ప్రవేశం (అడ్మిషన్) పొందినట్లు ఆధారాలు ఉండాలి.- ఒక కుటుంబం నుంచి ఒకరికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది.

మరిన్ని వివరాలకు కార్యాలయ పని వేళల్లో 79893 84801 నంబర్‌ను సంప్రదించాలని అధికారులు సూచించారు.

# ఇందిరమ్మ ఇళ్లతో పేద కుటుంబాల్లో కొత్త వెలుగు

-శశి రెడ్డి పల్లి తండాలో లబ్ధిదారుల గృహప్రవేశం
-ప్రతి అర్హ కుటుంబానికి ఇల్లు అందించడమే లక్ష్యమన్న ఆవుల రాజిరెడ్డి

వెల్దుర్తిమండల ప్రతినిధి,జూలై 03 (తెలంగాణ పత్రిక):





వెల్దుర్తి మండల పరిధిలోని శశి రెడ్డి పల్లి తండాలో నిర్మాణాలు పూర్తిచేసుకున్న ఇందిరమ్మ ఇళ్లలో లబ్ధిదారులు శుక్రవారం గృహప్రవేశాలు నిర్వహించి తమ కొత్త జీవితాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ, సొంత ఇల్లు ప్రతి పేద కుటుంబానికి హక్కు అని, ఆ హక్కును కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సాకారం చేస్తోందన్నారు. ఎన్నో ఏళ్లుగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్న నిరుపేద కుటుంబాలకు శాశ్వత గృహవసతి కల్పించడం ద్వారా వారి జీవితాల్లో భరోసా, భద్రత, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అర్హులైన పేద కుటుంబాలను గుర్తించిఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి అర్హ లబ్ధిదారునికి చేరేలా నిరంతరం పర్యవేక్షిస్తామని తెలిపారు.పేదల సంక్షేమం, గ్రామీణాభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న ఆయన, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు పేద కుటుంబాల జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ప్రతి కుటుంబానికి సురక్షితమైన గృహం అందించడం ద్వారా సామాజిక భద్రతతో పాటు ఆర్థిక, సామాజిక స్థిరత్వం కూడా చేకూరుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, జిల్లా కార్యదర్శి నంబూద్రి గుప్తా, రాష్ట్ర ఫిషర్‌మెన్ కాంగ్రెస్ కార్యదర్శి తలారి మల్లేశం, సొసైటీ డైరెక్టర్లు కిష్టాగౌడ్, పోతిరెడ్డి, నర్సింహారెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ముత్తాబాయి, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, లబ్ధిదారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ డెలివరీలు, సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ విస్తరణపై జిల్లా కలెక్టర్ సమీక్ష

కామారెడ్డి, జూలై 3,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డిజిల్లాలో కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) డెలివరీలను వేగవంతం చేయడంతో పాటు సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (సీజీడీ) ప్రాజెక్టు విస్తరణ పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన రెండు వేర్వేరు సమీక్షా సమావేశాల్లో ఆయన అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ముందుగా సీఎంఆర్ డెలివరీలపై నిర్వహించిన సమీక్షలో రబీ 2024--25, ఖరీఫ్ 2025--26, రబీ 2025--26 సీజన్లకు సంబంధించి 3,48,991 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ డెలివరీలు పెండింగ్‌లో ఉండటంపై కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. జూలై నెలలో కనీసం 20 రైల్వే రేకుల ద్వారా బియ్యం తరలింపు జరిగేలా ఎఫ్‌సీఐ అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అడ్లూర్ ఎల్లారెడ్డి ఐజీ-2, ఉప్పల్‌వాయి గోదాముల్లో నిల్వ ఉన్న స్టాక్‌కు సంబంధించిన స్థలాలను వెంటనే విడుదల చేయాలని, అన్‌లోడింగ్ పనులకు తగిన సంఖ్యలో హమాలీలను అందుబాటులో ఉంచాలని సూచించారు. నాణ్యత పరిశీలనలో అన్ని కేంద్రాల్లో ఒకే విధమైన ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. రోజుకు 50 సీఎంఆర్ లాట్ల డెలివరీ లక్ష్యాన్ని సాధించేందుకు కామారెడ్డి డివిజన్‌లో అదనంగా నలుగురు టెక్నికల్ అసిస్టెంట్లను నియమించాలని సూచించారు. రైస్ మిల్లర్లు సీఎంఆర్ డెలివరీలను వేగవంతం చేసి ప్రభుత్వ లక్ష్యాల సాధనకు సహకరించాలని కోరారు. అనంతరం సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (సీజీడీ) ప్రాజెక్టు అమలుపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్‌జీ), కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ (సీఎన్‌జీ) మౌలిక సదుపాయాల అభివృద్ధికి మహారాష్ట్ర నేచురల్ గ్యాస్ లిమిటెడ్ (ఎంఎన్‌జీఎల్)కు అన్ని శాఖలు పూర్తి సహకారం అందించాలని ఆదేశించారు. పైప్‌లైన్ పనులకు అవసరమైన అన్ని అనుమతులను 24 గంటల్లోపు జారీ చేయాలని, రోడ్లు, భూగర్భ యుటిలిటీలకు సంబంధించిన డిజిటలైజ్డ్ మ్యాపులను అందుబాటులో ఉంచాలని సూచించారు. తవ్వకాలు చేపట్టే ముందు ‘కాల్ బిఫోర్ యూ డిగ్ ‘ యాప్‌ను తప్పనిసరిగా వినియోగించాలని ఆదేశించారు. జిల్లా పౌర సరఫరాల అధికారిని నోడల్ అధికారిగా నియమిస్తూ, ప్రాజెక్టు పురోగతిని నిరంతరం పర్యవేక్షించి ప్రతి నెల నివేదిక సమర్పించాలని సూచించారు. జిల్లాలో సీఎంఆర్ నిల్వలను సకాలంలో తరలించడం, పరిశుభ్రమైన, పర్యావరణహితమైన మరియు ఆర్థికంగా ప్రయోజనకరమైన సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ మౌలిక సదుపాయాలను వేగంగా అభివృద్ధి చేయడంలో సంబంధిత శాఖలన్నీ పరస్పర సమన్వయంతో మిషన్ మోడ్‌లో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# లక్ష్మీదేవి పల్లి లో పెద్దమ్మ తల్లి బోనాలలో పాల్గొన్న జీవన్ రెడ్డి

సారంగాపూర్ మండలం (తెలంగాణ పత్రిక) జూలై 3




ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి మాట్లాడుతూ అందరిని చల్లగా చూసే తల్లి పెద్దమ్మ తల్లి అని ముదిరాజ్ లు కాయ కష్టానికి ప్రతీక అని అన్నారు.చెట్టు పుట్ట పండ్లు కాయగూరలు సాగు చేయడం,వాటి అమ్మకంతో ఉపాధి పొందడం, ఏ గ్రామ పరిధిలో ఉండే చెరువులు,కుంటలు మత్స్య కార్మికులకు చెందాలని ప్రభుత్వ నిబంధనలు ఉన్నాయో ఆ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా గంగ పుత్రులు, ముదిరాజులు అమ్ముకోవడం జరుగుతు ంది.గ్రామ పరిధిలో చెరువులు కుంటలు ఏం ఉన్నా వాటిపై పూర్తి హక్కులు మత్స్య కారులకు కలిగి ఉంటుంది.పండ్లు ఫలాలకు సంబంధించి మామిడి చెట్టు ప్రభుత్వ భూములు అందుబాటులో లేవు అటవీ శాఖకు చెందినటువంటి భూములలో అటవీ సంపద ఏదైనా పెంచుకోవడానికి అవకాశం ఉంటుంది. గతంలో గుట్టలకు అన్ని సీతాఫల్ చెట్లు ఉంటుండే ఇప్పుడు కనుమరుగైపోయాయి. గుట్టలకు మామిడి చెట్లు కూడా పెట్టుకోవచ్చు ఇది ఉపాధికి సంబంధించిన అంశం. ముదిరాజులకు విద్య పట్ల కూడా ఆశించిన ప్రోత్సాహం పొందలేకపోతున్నాం.రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగి ఉన్న ముదిరాజ్ లు ఆర్థికంగా వెనుకబడి ఉన్నారు.ఉపాధి పరంగా చెరువులు కుంటలు పండ్లు ఫలాలకు సంబంధించి ప్రభుత్వం ప్రోత్సాహం కల్పించడంతో పాటుగా విద్య ఉద్యోగాలలో కూడా అవకాశాలు మెరుగుపడే విధంగా అవకాశాలు కల్పించాలి.ప్రస్తుతం బిసి డి లో ఉన్నారు ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నేను క్యాబినెట్లో మంత్రివర్గ సహచరుడిగా ఉన్నాను. ముదిరాజులను బిసి ఏ లో చేర్చగలిగినట్టయితే వారికి ప్రోత్సహం లభిస్తుందని బిసి ఎలో చేర్చడం జరిగింది.కొంత కాలం తర్వాత న్యాయస్థానంలో అది నిలదొక్కుకోకపోవడంతో తర్వాత బీసీ కమిషన్ వేసి పరిశీలింప చేయాలని కోర్టు సూచన చేయడం బీసీ కమిషన్ పరిశీలన అనేది ఇంతవరకు కొలిక్కి రాలేదు.బీసీ కమిషన్ పరిశీలించి ఏ జనాభా ఎంత ఉంది సామాజికంగా ఎవరెవరు ఎంత వెనుకబడితనానికి గురై ఉన్నారు అని దానికి అనుగుణంగా రిజర్వేషన్ సౌకర్యాలు కల్పించాలి.కాంగ్రెస్ పార్టీ ఆనాడు కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీ జనాభా పరిగణనలోకి తీసుకొని 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని పేర్కొంది కానీ కార్యక్రమం అమల్లో రెండున్నర సంవత్సరాలు గడుస్తుంది అమలు లేదు.ఆనాడు కెసిఆర్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తదుపరి తొలి ముఖ్యమంత్రిగా సమగ్ర కుటుంబ సర్వే చేస్తే బీసీ జనాభా 51 శాతం వచ్చింది మొన్న రేవంత్ రెడ్డి సర్వే చేస్తే అది 46 శాతానికి పరిమితమైంది 5 శాతం తగ్గినట్టు లెక్క చూపించారు.రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు కల్పించే అటువంటి సామాజిక ఆర్థిక ప్రోత్సాహం కల్పించాలి.ముదిరాజ్ లతో పాటుగా గ్రామాలలో సాధారణంగా ఎక్కువ వ్యవసాయంపై ఆధారపడి ఉంటాం,వ్యవసాయాన్ని ప్రోత్సహించే విధంగా టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండగా కెసిఆర్ రైతు బీమా కానీ రైతుబంధు గాని వారి ధాన్యం సేకరణ కేంద్రాలు ఎక్కడికి అక్కడ కొనుగోలు చేసే విధంగా చేయడం జరిగింది ఆ విధంగా కార్యక్రమాలు అన్ని కొనసాగింపు చేయబడినప్పుడే గ్రామాలలో రైతులు అందరూ సుభిక్షంగా ఉంటారు.ఈ సందర్భంగా పెద్దమ్మతల్లి ఆశీర్వచనలు పొందాలని లక్ష్మీదేవి పల్లె రావడం ఆ తల్లి ఆశీర్వచనలు పొందే అటువంటి అవకాశం కల్పించిన ముదిరాజ్ లకు ధన్యవాదాలు తెలిపారు.

# నిరుపేదలకు సీఎం సహాయనిధి చేయూత

-సీఎం సహాయనిధితో 13 కుటుంబాలకు ఆర్థిక భరోసా
-నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి

వెల్దుర్తిమండల ప్రతినిధి,జూలై 03 (తెలంగాణ పత్రిక):



బడుగు బలహీన వర్గాలు ఆపదలో ఉన్నవారికి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధికి 1000 కోట్ల రూపాయలు విడుదల చేసిందని నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో లబ్ధిదారులకు సీఎం సహాయనిధి కింద మంజూరైన 13 మందికి 4 లక్షల 61 వేల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడారు. పార్టీలకతీతంగా ఏ వర్గమైన ఆపదలో ఉన్న ప్రతి వ్యక్తికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. గత ప్రభుత్వాల కంటే కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధికి 1000 కోట్ల రూపాయల నిధులను సమకూర్చుందన్నారు. ఎవరు నిరుత్సాహానికి గురికాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.దశంపా రెడ్డి పల్లి తండాలో ఇందిరమ్మ గృహప్రవేశం:బి- మండల పరిధి శంపా రెడ్డి పల్లి తండాలో లబ్ధిదారుడు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్లను రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశం చేశారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారుల కళ్ళలో ఆనందం వెలకట్టలేనిది అన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు పక్కా గృహాలను నిర్మించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. అనంతరం లబ్ధిదారులు శాలువాలతో సన్మాని స్వాగతించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు నరేందర్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి మహేష్ రెడ్డి నరసింహారెడ్డి పోతిరెడ్డి మల్లేష్ కృష్ణ గౌడ్ ముక్తాబై ఆయా గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ మండలంలో మరో పీహెచ్‌సీ ఏర్పాటు చేయాలి

-అదనంగా మరో మెడికల్ ఆఫీసర్ను తక్షణమే కేటాయించాలి
-అసంపూర్తిగా ఉన్నటువంటి సబ్ సెంటర్ల భవనాలను వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలి
-యునాని హాస్పిటల్ కు మెడికల్ ఆఫీసర్ను, స్టాప్ ను కేటాయించాలి
-సీపీఎం ఆధ్వర్యంలో ఆస్పత్రుల సర్వే లో భాగంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బీకార్ మల్లేశం డిమాండ్

మిర్యాలగూడ ప్రతినిధి//జూలై 3:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ మండలంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి మరో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)ను తక్షణమే ఏర్పాటు చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బీకార్ మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ ఆస్పత్రుల సర్వేలో భాగంగా ఆలగడప పిహెచ్ఎస్ కేంద్రాన్ని సీపీఎం బృందం సందర్శించడం, సమస్యల పట్ల అధ్యయనం లో భాగంగా ప్రజలకు అందుతున్నటువంటి వైద్యం గురించి తెలుసుకోవడం జరిగింది. అన్ని రకాల వైద్య సేవలు ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఈ సందర్భంగా అధికారులను కోరడం జరిగింది. ఆయన మాట్లాడుతూ, మిర్యాలగూడ మండలంలో 13 ఆరోగ్య ఉపకేంద్రాలు సబ్ సెంటర్లు సుమారు 70వేల జనాభా ఉన్నప్పటికీ, ఒకే



పీహెచ్‌సీతో ప్రజలకు సరైన వైద్య సేవలు అందడం కష్టంగా మారిందన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు చిన్నచిన్న ఆరోగ్య సమస్యలకే దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. పెరుగుతున్న జనాభా, వైద్య సేవల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే మరో పీహెచ్‌సీని మంజూరు చేసి, అవసరమైన వైద్యులు, సిబ్బంది, మందులు, మౌలిక వసతులు కల్పించాలని ఆయన కోరారు. ప్రతి పౌరుడికి నాణ్యమైన వైద్యం అందించడం ప్రభుత్వ బాధ్యత అని, ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆస్పత్రుల బలోపేతం, గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవల అందుబాటుపై సీపీఎం నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని డబ్బీకార్ మల్లేశం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవి నాయక్, జిల్లా కమిటీ సభ్యులు మల్లు గౌతంరెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి సైదా నాయక్, ఆలగడప మాజీ సర్పంచ్ పట్టెం రామచంద్రయ్య, మాజీ ఎంపీటీసీ పర్వతం లింగయ్య, శాఖ కార్యదర్శి పట్టేటి వెంకటయ్య, నారాయణ, శ్రీను, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణానికి భూ గ్రహణం

- చిన్న రైతుల భూత్యాగానికి పెద్ద రైతుల అడ్డుకట్ట...?
- పోలీసుల సహాయంతోనైనా స్కూలు నిర్మాణం పనులు : తాసిల్దార్ శ్రీనివాసరెడ్డి.

తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జులై 3.

పినపాక మండలం గోపాలరావుపేట గ్రామంలో సుమారు రూ .200 కోట్లతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణానికి స్థలం విషయంలో మొదటినుంచి వివాదాలే. పాఠశాల నిర్మాణ స్థలాన్ని స్థానిక రెవిన్యూ, జిల్లా సర్వేయర్ లు సర్వే చేసి సర్వే నెంబర్ 128 ప్రభుత్వ స్థలం అని నిర్ణయించారు. నిర్మాణం మొదలయ్యాక గ్రామంలో పాఠశాల నిర్మాణం జరిగితే గ్రామం అభివృద్ధి చెందుతుందని ప్రయత్నించిన కుటుంబం నుంచే అడ్డంకులు మొదలయ్యాయి. అదే అభివృద్ధి కోరి 5 నుండి 10 గుంటల మీద ఆధారపడి ఉన్న 30 మంది గ్రామస్థులు కూడా ముందుకొచ్చి



పాఠశాల నిర్మాణానికి స్థలాన్ని ప్రభుత్వానికి ఇచ్చారు. ప్రభుత్వం స్కూల్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో పనులు మొదలయ్యాయి. ఇంతలో మరలా పాఠశాలను స్వాగతించిన బొలిశెట్టి కుటుంబానికి చెందిన కొందరు పెద్దలు నిర్మాణ స్థలంలో 7 ఎకరాలు భూమి తమ వారసత్వ పట్టా అని జిల్లా కలెక్టర్ కి విన్నవించారు. దానితో పనులు కొన్ని రోజులు ఆస్థలంలో ఆగాయి. తాజాగా ఆ వివాద స్థలాన్ని సందర్శించి స్థానిక తహసీల్దార్, సర్వేయర్లతో విచారించి ప్రభుత్వ భూమిగా తేల్చారు. కాగా శు క్రవారం మళ్లీ పనులు ఆపగా తహసీల్దార్ జి.శ్రీనివాస్ రెడ్డి ఫిజికల్గా మీ స్థలం ప్రభుత్వ భూమి అయిన సర్వే నెంబర్ 128 లో ఉంది. పట్టాలో 512 గా ఉంది అని తేల్చారు. ఇన్నాళ్లు సాగుచేసుకుంటున్నది ప్రభుత్వ భూమి అని తేల్చారు. అడ్డు పడితే పోలీసుల సహాయం తీసుకోవడానికైన వెనకాడ బోమని తహసీల్దార్ స్పష్టం చేసినట్లు తెలుస్తుంది. ఇట్టి విషయమై బాధితులు కోర్టు మెట్లు ఎక్కనున్నట్లు సమాచారం. పెద్ద వారిని ఆదర్శంగా తీసుకొని చిన్నా, చితక రైతులు తమకున్న ఆధార భూమిని ఏ ప్రయోజనం ఆశించక ప్రభుత్వానికి అప్ప జెప్పాక మళ్ళీ ఈ వివాదాలు జరుగుతుండడంతో ప్రజలు నివ్వెర పోతున్నారు. గ్రామ ప్రయోజనమే లక్ష్యంగా చిన్న రైతులు చేసిన భూత్యాగానికి విలువ లేకుండా జరుగుతున్న పరిణామాలు, ఆటంకాలను స్థానిక అధికారులు అడ్డుకట్ట వేసి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని కోరుకుంటున్నారు.

# చెప్పిన మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం.మూడో రోజు మూడో విడత రైతు భరోసా నిధుల విడుదల

-6.39 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.1,330 కోట్లు జమ మొత్తం 61.35 లక్షల మందికి రూ.5,402.37 కోట్ల రైతు భరోసా సాయం
-రంగారెడ్డి జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శి బొల్లంపల్లి విజయ భాస్కర్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా, జూలై 03,(తెలంగాణ పత్రిక)

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ రైతు భరోసా పథకం నిధులను దశలవారీగా విడుదల చేస్తోందని రంగారెడ్డి జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శి బొల్లంపల్లి విజయ భాస్కర్ రెడ్డి తెలిపారు. మూడో రోజు మూడో విడతలో భాగంగా 3 నుంచి 4 ఎకరాల భూమి కలిగిన 6.39 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.1,330 కోట్ల రైతు భరోసా నిధులు జమ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే వివిధ విడతల్లో రైతుల ఖాతాలకు నేరుగా నిధులు జమ చేస్తూ ప్రభుత్వం రైతులకు అండగా



నిలుస్తోందని చెప్పారు. ఈ విడతతో కలిపి రాష్ట్రవ్యాప్తంగా 61.35 లక్షల మంది రైతులకు మొత్తం రూ.5,402.37 కోట్ల రైతు భరోసా సాయాన్ని ప్రభుత్వం అందజేసిందని వెల్లడించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా నిధులను నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని, రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని విజయ భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు, రైతుల ఆర్థిక భద్రతను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తాయని ఆయన అన్నారు. రైతు సంక్షేమం పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని, అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసా సాయం అందేలా చర్యలు కొనసాగుతున్నాయని ఆయన స్పష్టం చేశారు.

# అక్రమ వెంచర్లకు మున్సిపల్ అధికారుల చెక్

-జేసీబీలతో కూల్చివేతలు

కామారెడ్డి, జూలై 3,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ప్రభుత్వ, డీటీసీపీ అనుమతులు లేకుండా ఏర్పాటు చేస్తున్న అక్రమ వెంచర్లపై కామారెడ్డి మున్సిపల్ అధికారులు కొరడా ఝుళిపించారు. కామారెడ్డి పట్టణంలోని 7వ వార్డులో ఓ వెంచర్పై చర్యలు చేపట్టారు. పట్టణంలోని 7వ వార్డు వికాస్‌నగర్ కాలనీలో సర్వే నంబర్లు 672, 675, 676, 677, 678లో కలిపి దాదాపు ఐదెకరాల విస్తీర్ణంలో రెండు వెంచర్లను కొందరు రియల్టర్లు ఏర్పాటు చేశారు. కనీస అనుమతులు లేకుండానే రోడ్లు వేసి, ప్లాట్లుగా విభజించి అమ్మకాలకు సిద్ధమవుతుండగా అధికారులకు ఫిర్యాదులు వెళ్లాయి. దీంతో రంగంలోకి దిగిన మున్సిపల్ కమిషనర్ పర్వతాలు, టౌన్ ప్లానింగ్ అధికారి వినిత్ ఆధ్వర్యంలో శు క్రవారం ఉదయమే పోలీసు బలగాలతో కలిసి జేసీబీలు వెంచర్ల వద్దకు చేరుకున్నాయి. పోలీసుల సమక్షంలో అధికారులు కూల్చివేతలు ప్రారంభించారు. అందులో రోడ్లను తొలగించారు. కమిషనర్ మాట్లాడుతూ.. సంబంధిత వెంచర్లకు డీటీసీపీ నుంచి గానీ, ప్రభుత్వం నుంచి గాని ఎలాంటి అనుమతులు లేవని స్పష్టం చేశారు. ఇప్పటికే మూడు దఫాలుగా నోటీసులు ఇచ్చినప్పటికీ వెంచర్ నిర్వాహకులు పట్టించుకోలేదని, బలవంతంగా నిర్మాణాలు కొనసాగిస్తుండటంతో చట్టప్రకారం చర్యలు తీసుకున్నామని తెలిపారు. పట్టణంలో ఇంకా పలు



చోట్ల అనుమతులు లేని లేఔట్లు వెలుస్తున్నాయని తమ వద్ద సమాచారం ఉందని, వాటిపైనా దశలవారీగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్థలం చౌకగా ఉందన్న ఆశతో అనుమతులు లేని ప్లాట్ల జోలికి వెళ్లి తర్వాత ఇబ్బంది పడవద్దని కమిషనర్ సూచించారు.

# సర్ ప్రక్రియలో సందేహాల నివృత్తికి సహాయ కేంద్రం ఏర్పాటు

-పెద్దపల్లి (ఆర్డీఓ) రెవిన్యూ డివిజన్ అధికారి గంగయ్య




పెద్దపల్లి, ప్రతినిధి జూలై 03 ( తెలంగాణ పత్రిక)

కేంద్ర ఎన్నికల సంఘం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల సౌకర్యార్థం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య తెలిపారు.ఈ సందర్భంగా,వారు మాట్లాడుతూ. పట్టణ పరిధిలోని ఓటర్లు తమ ఓటుకు సంబంధించిన వివరాలను, అలాగే తమ ప్రాంత బూత్ లెవెల్ అధికారుల సమాచారాన్ని ఈ కేంద్రం ద్వారా తెలుసుకోవచ్చని సూచించారు. ఓటర్లు తమ ఓటర్ ఐడీ కార్డు లేదా ఎపిక్ నంబర్‌తో మున్సిపల్ కార్యాలయంలోని సహాయ కేంద్రాన్ని సంప్రదిస్తే, సిబ్బంది వారికి కావలసిన పూర్తి సమాచారాన్ని అందిస్తారని ఆయన స్పష్టం చేశారు.ఈ సహాయ కేంద్రం ఏర్పాటుకు పూర్తి స్థాయిలో సహకరించిన మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ కి ఆర్డీవో గంగయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ పట్టణ ఓటర్లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో తో పాటు మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. పట్టణ ఓటర్లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.


## పోచమ్మ గుడికి పదివేల విరాళం పంపిన గంప గోవర్ధన్



కామారెడ్డి, జులై 3, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంగొట్టుముక్కల గ్రామా పోచమ్మ గుడి ప్రతిష్టకు కామారెడ్డిమాజీ శాసన సభ్యులు గంప గోవర్ధన్ త నవంతుగా 10,000/-రూపాయలు పంపడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ కుంచాల శేఖర్ దోమకొండ ఉప సర్పంచ్ బొమ్మర శ్రీనివాస్ , టిఆర్ఎస్నాయకులు పాలకుర్తి శేఖర్, ముదాం గంగయ్య సురేందర్,చంద్రం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు .

# నిరుపేద ఆడబిడ్డ వివాహానికి సర్పంచ్ ఆర్థిక సాయం



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) జూలై 3

చిన్న శంకరంపేట మండలం సూరారం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన తలారి నర్సింలు మనమరాలు నందిని ఆడపిల్ల పెళ్ళికి గ్రామ సర్పంచ్ చిలుక నాగరాజు ఆర్థిక సహాయం రూ. 5000 రూపాయలు అందించి తన మానవత్వం చాటుకున్నారు . ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిలుక నాగరాజు గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు బక్కన్న యాదగిరి, బోన్ల భిక్షపతి, సైధాన మహేందర్ ,బొండ్ల జ్యోతి, మైపాల్,సిద్ది రెడ్డి తిరుపతిరెడ్డి, సులోచన తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చెరువుకట్ట ఎదురుగా నూతన భవనంలో రాము టీ స్టాల్ ప్రారంభం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 03, తెలంగాణ పత్రిక



సిరిసిల్ల పాత బస్టాండ్ వద్ద ఎన్నో సంవత్సరాలుగా ప్రజలకు సేవలందిస్తున్న రాము టీ స్టాల్ నూతన సొంత భవనంలో ప్రారంభమైంది. చెరువుకట్ట ఎదురుగా నిర్మించిన స్వంత భవనంలో టీ స్టాల్‌ను ప్రారంభించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నిర్వాహకుడు రామ్‌కు స్నేహితులు, శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వ్యాపారం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆవుల లక్ష్మారెడ్డి, కొండం శ్రీనివాస్ రెడ్డి, గూడ రమేష్ రెడ్డి, కూస రవి, దినేష్, నాగరాజు, మల్లేష్, రామ్, అఖిలేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక

## ఈవీఎంల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

-ఆర్డీవో కార్యాలయ ఆవరణలో ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్




భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 3

కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలోని ఈవీఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎంల భద్రతా ఏర్పాట్లను ప్రతి నెలా క్రమం తప్పకుండా తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే శుక్రవారం ఈవీఎం గోడౌన్‌ను సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించినట్లు చెప్పారు. తనిఖీలో భాగంగా ఈవీఎంలు, వీవీ ప్యాట్లు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించడంతో పాటు సీసీ కెమెరా నియంత్రణ గదిని సందర్శించి కెమెరాల పనితీరు, రికార్డింగ్ వ్యవస్థను తనిఖీ చేశారు. గోడౌన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనుమతి లేని వ్యక్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ గోడౌన్‌లోకి అనుమతించరాదని అధికారులకు, భద్రతా సిబ్బందికి సూచించారు. అనంతరం ఈవీఎం గోడౌన్ తనిఖీ రిజిస్టర్లను పరిశీలించి సంతకం చేశారు. ఈ తనిఖీలో కొత్తగూడెం ఆర్డీవో మధు, ఎన్నికల సూపరింటెండెంట్ రంగ ప్రసాద్, ఎన్నికల మాస్టర్ ట్రైనర్ పూసపాటి సాయి కృష్ణ, ఎన్నికల సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతంలో బీఎల్ఏల పాత్ర అత్యంత కీలకం

-పార్టీ ప్రతిష్ఠను పెంచేలా ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా పనిచేయాలి

-నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి



వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై 03 (తెలంగాణ పత్రిక):

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 2022- 26 సంవత్సరం వరకు ఓటర్ జాబితా ను పటిష్టంగా ఏర్పాటు చేయడానికి కృత నిశ్చయంతో సర్ ప్రక్రియను ఏర్పాటు చేయడం జరిగిందని నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో బూతు స్థాయి ఏజెంటు నియామక ఐడెంటి కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా వారి ఉద్దేశించి మాట్లాడారు. మండలంలో బిఎల్వోలు సర్ ప్రక్రియ కొనసాగిస్తున్నారని వారికి అందుబాటులో ఉండి సేవలందించాలని సూచించారు. పార్టీ ప్రతిష్ట కోసం కృత నిశ్చయంతో పనిచేయాలని సూచించారు. ఏ ఒక్క ఓటు గల్లంతు కాకుండా దీర్ఘ దృష్టితో ఓటర్ జాబితాను పరిశీలిస్తూ సర్ ఫారాలను నింపడంలో బి ఎల్ వో లకు అనుసంధానంతో సర్ ప్రక్రియను కొనసాగించాలని సూచించారు. సీనియర్ నాయకుల సహాయ సహకారాలు తీసుకోవాలన్నారు. ఓట్లను రక్షించే విధంగా జాగ్రత్తగా చూసుకునే బాధ్యత మీపై ఉందన్నారు. ఏ సమయంలోనైనా ఐ కమాండ్ నుంచి ఫోను ద్వారా సమాచారం సేకరిస్తే సమాధానం చెప్పే విధంగా అలర్ట్ గా ఉండాలన్నారు. ఈనెల 25 తారీకు వరకు సర్ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నరేందర్ రెడ్డి అధికార ప్రతినిధి మహేష్ రెడ్డి తలారి మల్లేష్ నర్సింహారెడ్డి పోతిరెడ్డి కృష్ణ గౌడ్ నంబూద్రి గుప్త ఆయా గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## భారతదేశానికే ఆదర్శంగా నా తెలంగాణ రైతులు

-మొదటిపేజీ తరువాయి:

నీటి లభ్యత, మార్కెట్ అవసరాలు, రైతుల ఆదాయం, భూసార పరిరక్షణ వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని వరి సాగుకు బదులుగా ప్రత్యా మ్నాయ పంటల సాగుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోంది. వరి సాగులో ఎదురవుతున్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపేలా మొక్కజొ న్న, పప్పుధాన్యాలు, నూనెగింజలు, ఉద్యాన పంటలు, వాణిజ్య పంటల సాగును ప్రోత్సహించే చర్యలు వేగవంతం చేస్తున్నట్లు వ్యవసాయ నిపుణులు తెలుపు తున్నారు. వ్యవసాయంలో కొత్త చూపు.. వ్యవసాయం అంటే కేవలం పంట పండించడం మాత్రమే కాదు.రైతు కుటుంబానికి స్థిరమైన ఆదాయం, భవిష్యత్‌కు భరోసా కల్పించడమే అసలు లక్ష్యమని వ్యవసాయ రంగ నిపుణులు పేర్కొంటున్నారు. తక్కువ నీటితో ఎక్కువ లాభం వచ్చే పంటలను ప్రోత్సహించడం ద్వారా రైతుల ఆదాయం పెరగడంతో పాటు భూసార పరిరక్షణ, భూగర్భ జలాల సంరక్షణ కూడా సాధ్యమవుతుందని చెబుతు న్నారు. తెలంగాణ రైతు దేశానికే ఆదర్శంగా నిలవాలంటే సాగులో మార్పులు అవసరమని వ్యవసాయ రంగ నిపుణులు సూచిస్తున్నారు. రైతు సంక్షేమమే రాష్ట్రాభివృద్ధికి పునాది అని, రైతు క్షేమంతోనే సస్యశ్యామల తెలంగాణ అనే లక్ష్యంతో ప్రభుత్వం, శాస్త్రవేత్తలు, రైతులు కలిసి ముందుకు సాగితే తెలంగాణ వ్యవసాయ రంగంలో కొత్త చరిత్ర సృష్టించడం ఖాయమని ఆశాభావం వ్యక్తమవుతోంది.

**బివరి సాగుకు ప్రత్యామ్నాయ పంటలపై ప్రత్యేక దృష్టి.**

తక్కువ నీటితో అధిక ఆదాయం వచ్చే పంటలకు ప్రోత్సాహం రైతు ఆదాయ పెంపే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా తెలంగాణ భారతదేశానికే ఆదర్శంగా కావాలన్నా లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతున్నట్లు కనిపిస్తుంది.తెలంగాణ వ్యవసాయ రంగంలో రైతన్నలను సంపన్నులు గా చేయాలన్న లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు నడుస్తోంది.

# యూరియా బుకింగ్ యాప్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి







-పీఏసీఎస్ ఎరువుల గిడ్డంగులు, ఎస్ఐఆర్ కార్యక్రమం,

-కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, జూనియర్ కళాశాల ఆకస్మికంగా తనిఖీ జిల్లా కలెక్టర్ అంకిత్.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 3

టేకులపల్లి మండలంలో జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం విస్తృతంగా పర్యటించి బొమ్మనపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) ఎరువుల గిడ్డంగులు, విక్రయ కేంద్రాలు, 9వ మైలు తండాలో జరుగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం, టేకులపల్లి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ), జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. బొమ్మనపల్లి గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం బేతంపూడి ఎరువుల గిడ్డంగులు, విక్రయ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ గిడ్డంగుల్లో నిల్వ ఉన్న యూరియా, ఇతర ఎరువుల స్టాక్‌ను పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్‌లో నమోదైన వివరాలకు అనుగుణంగా నిల్వలు ఉన్నాయా లేదా అని తనిఖీ చేసి, ఇప్పటివరకు ఎన్ని ఎరువుల బస్తాలు వచ్చాయి, ఎన్ని రైతులకు పంపిణీ చేశారు, ప్రస్తుతం ఎంత నిల్వ ఉంది, ఇంకా ఎంత పరిమాణంలో ఎరువులు రావాల్సి ఉందనే వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. యూరియా బుకింగ్ యాప్ పనితీరును రైతుల మొబైల్ ఫోన్లలో స్వయంగా పరిశీలించారు. యాప్ ద్వారా యూరియాను ముందస్తుగా బుక్ చేసుకునే విధానాన్ని రైతులకు వివరించి, జిల్లాతో పాటు మండలంలో అందుబాటులో ఉన్న యూరియా నిల్వల వివరాలను కూడా యాప్ ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు. ఎరువుల పంపిణీలో పారదర్శకతను పెంపొందించడంతో పాటు ఎరువులు పక్కదారి పట్టకుండా నిరోధించడంలో ఈ యాప్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు . యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించి, వినియోగించాలని సూచించారు. అనంతరం టేకులపల్లి మండలం 9వ మైలు తండాలో జరుగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, నమోదు ప్రక్రియను క్షుణ్ణంగా తనిఖీ చేసి, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పూర్తిస్థాయి పారదర్శకతతో కార్యక్రమాన్ని నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. బూత్ లెవల్ అధికారులు అర్హులైన ప్రతి ఓటరిని గుర్తించి ఎన్యూమరేషన్ ఫారాల సేకరణను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. మరణించిన ఓటర్ల వివరాలను పూర్తిగా ధృవీకరించి నిబంధనల మేరకు ఓటరు జాబితా నుంచి తొలగించాలని, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్ల వివరాలను కూడా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం టేకులపల్లి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణ, కిచెన్ షెడ్, వంటశాల, పరిశుభ్రత, భోజన ఏర్పాట్లు, విద్యార్థినులకు అందిస్తున్న పోషకాహారాన్ని పరిశీలించారు. ఆర్వో ప్లాంట్ పనిచేయకపోవడంపై మండల విద్యాశాఖ అధికారిని ప్రశ్నించి, వెంటనే మరమ్మతులు పూర్తి చేసి విద్యార్థినులకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. తొమ్మిదో తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థినులతో మాట్లాడి విద్యా సౌకర్యాలు, హాస్టల్ వసతులు, హాజరు, నూతన ప్రవేశాలు, అభ్యాస స్థాయి, ఉత్తీర్ణత శాతం, యూనిఫాంల పంపిణీ తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. కంప్యూటర్ ల్యాబ్‌లను పరిశీలించి అందుబాటులో ఉన్న పరికరాలను పూర్తిస్థాయిలో వినియోగిస్తూ విద్యార్థినులకు నాణ్యమైన ప్రాయోగిక విద్య అందించాలని అధ్యాపకులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ,రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో, పారదర్శకంగా అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, యూరియా బుకింగ్ యాప్‌ను రైతులు సద్వినియోగం చేసుకుని ప్రభుత్వం కల్పిస్తున్న సేవలను వినియోగించుకోవాలని సూచించారు. యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా వినియోగంపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. అలాగే ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించి, అర్హులైన ప్రతి ఓటరికి నమోదు అవకాశం కల్పించాలని అన్నారు . బీఎల్‌వోలు అందజేసిన ఎన్యూమరేషన్ ఫారాలను ప్రజలు పూర్తిగా పూరించి నిర్ణీత గడువులోగా సమర్పించాలని సూచించారు. పాఠశాలల్లో ప్రతి విద్యార్థినికి నాణ్యమైన విద్యతో పాటు పరిశుభ్రమైన, సురక్షితమైన విద్యా వాతావరణం కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం పోషకాహారం, స్వచ్ఛమైన తాగునీరు, పరిశుభ్రమైన హాస్టల్ వసతులు, అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు విద్యార్థినుల అభ్యాస సామర్థ్యాన్ని పెంపొందించడంతో పాటు హాజరు, ఉత్తీర్ణత శాతాన్ని మెరుగుపరిచేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, ప్రతి విద్యార్థిని ఉన్నత లక్ష్యాలను సాధించేలా ప్రోత్సహించాలని సూచించారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలులో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తాసిల్దార్ వీరభద్రం, మండల విద్యాశాఖ అధికారి జగన్, వ్యవసాయ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# చిరునవ్వులు చిందించే బాల్యానికి 'ఆపరేషన్ ముస్కాన్-12' అండ






-మిస్సింగ్ చిన్నారుల గుర్తింపుకు దర్పణ్, ఫేషియల్ రికగ్నిషన్ సాంకేతికత వినియోగం

-భిక్షాటన, బాల కార్మికత్వం, మానవ అక్రమ రవాణా బారిన పడిన చిన్నారుల రక్షణకు సైబరాబాద్ పోలీసుల ప్రత్యేక కార్యాచరణ

రంగారెడ్డి జిల్లా, జూలై 03,(తెలంగాణ పత్రిక)

బాలల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ సైబరాబాద్ పోలీసులు మరోసారి ఆపరేషన్ ముస్కాన్ 12,ను ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించారు. భిక్షాటన, చెత్త ఏరుకోవడం, బాల కార్మికత్వం, మానవ అక్రమ రవాణా, బానిస కార్మిక వ్యవస్థ వంటి దురాచారాల బారిన పడిన చిన్నారులను గుర్తించి రక్షించి, వారికి పునరావాసం కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని సైబరాబాద్ పోలీసు కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ తెలిపారు. శుక్రవారం సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన "ఆపరేషన్ ముస్కాన్ 12, కన్వర్జెన్స్ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, బాలల సంక్షేమ సంస్థల ప్రతినిధులతో సమన్వయ సమావేశం నిర్వహించి కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. జూలై 1 నుంచి 31 వరకు నెల రోజుల పాటు ప్రత్యేకంగా ఈ ఆపరేషన్ కొనసాగుతుందని అధికారులు తెలిపారు. ఇందుకోసం ఒక మహిళా కానిస్టేబుల్‌తో సహా పోలీసు సిబ్బందితో కూడిన మొత్తం ఏడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలు నగరంలోని వివిధ ప్రాంతాల్లో తిరుగుతూ భిక్షాటన చేస్తున్న చిన్నారులు, చెత్త ఏరుకునే పిల్లలు, బాల కార్మికులు, అక్రమ రవాణా బారిన పడిన చిన్నారులను గుర్తించి రక్షించి సంబంధిత శాఖల సహకారంతో పునరావాసం కల్పించనున్నాయి. ఈ సందర్భంగా మహిళలు, చిన్నారుల భద్రత విభాగం డిప్యూటీ కమిషనర్ కె. సృజన మాట్లాడుతూ, తప్పిపోయిన పిల్లలు, కుటుంబాలకు దూరమైన చిన్నారులు, గుర్తు తెలియని బాలలను గుర్తించేందుకు "దర్పణ్" ఫేషియల్ రికగ్నిషన్ సాంకేతికతను వినియోగించనున్నట్లు వెల్లడించారు. దీనివల్ల చిన్నారులను వారి కుటుంబాలతో త్వరితగతిన కలపడం మరింత సులభమవుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ మొత్తం ఆపరేషన్‌ను డీసీపీ కె. సృజన పర్యవేక్షిస్తుండగా, మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం ఇన్‌స్పెక్టర్ పి. యాదయ్య గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు కార్యాచరణ చేపడతాయి. గతంలో బాల కార్మికులు ఎక్కువగా గుర్తించిన ప్రాంతాలను హాట్‌స్పాట్‌లుగా గుర్తించి అక్కడ ప్రత్యేక తనిఖీలు నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. పోలీసులతో పాటు కార్మిక శాఖ, జిల్లా బాలల సంరక్షణ విభాగం, బాలల సంక్షేమ కమిటీ, వైద్య ఆరోగ్య శాఖ తదితర శాఖలు సమన్వయంతో పనిచేసి చిన్నారుల రక్షణ, పునరావాస కార్యక్రమాలను విజయవంతం చేయనున్నట్లు సమావేశంలో నిర్ణయించారు. ఈ సందర్భంగా కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ మాట్లాడుతూ, ప్రతి చిన్నారికి సురక్షితమైన బాల్యాన్ని అందించడం సమాజం మొత్తం బాధ్యత అని అన్నారు. అన్ని ప్రభుత్వ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి ఆపరేషన్ ముస్కాన్ 12ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పాల్గొన్న అన్ని శాఖల అధికారులు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

ఈ సమావేశంలో మహిళలు, చిన్నారుల భద్రత విభాగం అధికారులు, బాలల సంక్షేమ కమిటీ సభ్యులు, కార్మిక శాఖ అధికారులు, జిల్లా బాలల సంరక్షణ అధికారులు, వైద్య శాఖ ప్రతినిధులు, మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143